http://www.agnidharanews.com

# అగ్నిధార

గురువారం 6 ఫిబ్రవరి 2025

నిజాల నిప్పు కణిక

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828



## మాజీ మంత్రి హరీశ్ రావుకు భారీ ఊరట

- ఫిబ్రవరి 12 వరకూ అరెస్టు చేయవద్దంటూ హైకోర్టు ఆదేశాలు
- ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావుకు మరోసారి ఊరట

హైదరాబాద్

తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో బీఆర్ఎస్ మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావుకు మరోసారి ఊరట లభించింది. ఈ కేసులో హరీశ్ రావును ఫిబ్రవరి 12 వరకూ అరెస్టు చేయవద్దంటూ తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా హైదరాబాద్ పంజాగుట్ట పోలీసులు ఆయనపై కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. అయితే తనపై నమోదైన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టును మాజీ మంత్రి ఆశ్రయించారు. క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ మేరకు గతంలో విచారణ చేపట్టిన ధర్మాసనం ఆయన్ను అరెస్టు చేయవద్దని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. - మిగతా3లో

# క్రీడాకారులకు ప్రోత్సాహకం

మహిళా క్రీడాకారుల ఎదుగుదలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుంది

"మహిళా క్రికెట్‌ను మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కృషి

- నీ ప్రతిభ తెలంగాణ గర్వించదగినది
- భవిష్యత్తులో భారత జట్టును మరింతగా గెలిపించాలి"
- ఆటగాళ్లకు ఉత్తమ శిక్షణ, ప్రోత్సాహకాలు అందజేస్తుంది
- అండర్-19 మహిళా క్రికెటర్ గొంగడి త్రిషకు రూ కోటి నజరానా..
- ఐసీసీ అండర్-19 టీ20 ప్రపంచ కప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన త్రిష
- మరో ముగ్గురికి రూ.10 లక్షల చొప్పున ప్రకటించిన ముఖ్యమంత్రి



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచిన యువ క్రికెటర్ గొంగడి త్రిష ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. అండర్-19 మహిళల వరల్డ్ కప్‌లో తన అద్భుత ప్రదర్శనతో దేశాన్ని గర్వపడేలా చేసిన త్రిషను సీఎం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి త్రిష ప్రతిభను కొనియాడుతూ కోటి రూపాయల నజరానా ప్రకటించారు. "నీ ప్రతిభ తెలంగాణ గర్వించదగినది. భవిష్యత్తులో - మిగతా3లో



## కుంభమేళలో మోడీ స్నానం

- అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుకకు ప్రధాని
- త్రివేణి సంగమంలో మోదీ పుణ్య స్నానం!
- స్నాన అనంతరం ప్రత్యేక పూజలు
- మోదీ పర్యటన నేపథ్యంలో భారీ భద్రతా ఏర్పాట్లు
- మహా కుంభమేళా ప్రారంభమైన తర్వాత ప్రధాని మోదీ సందర్శించడం ఇదే తొలిసారి.

## ఢిల్లీ పీఠం ఆ పార్టీదే

- పలు నియోజకవర్గాల్లో ఆప్, బీజేపీ అభ్యర్థుల మధ్య టఫ్ ఫైట్
- గెలుపుపై అటు బీజేపీ, ఇటు ఆప్ నేతలు ధీమా
- మోదీకి 'జై' కొట్టిన ఢిల్లీ ఓటర్లు..
- బీజేపీదే విజయం అంటున్న మెజార్టీ ఎగ్జిట్ పోల్స్!
- ముగిసిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్
- బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందంటున్న ఎగ్జిట్ పోల్స్
- బీజేపీకి 51 నుంచి 60 సీట్లు రావచ్చని పీపుల్స్ పల్స్ అంచనా



## ఇది భారీ కుట్ర

- సామాజిక న్యాయం పట్ల రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉండి ఉంటే బిల్లు తీసుకొని వచ్చేవారు.
- ఓబీసీలపై వలకబోస్తున్న ప్రేమ బయట పడింది
- బీసీల లెక్కలను తగ్గించి చూపించారు.
- కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే
- ముస్లిం మన్నన పొందడానికి ప్రయత్నం చేస్తున్నారు
- ముస్లిం బీసీలు, హిందూ బీసీలు అంటూ రాజ్యాంగ విరుద్ధమైన అంశాన్ని చేర్చారు.
- రేవంత్ సర్కార్‌పై విరుచుకుపడ్డ లక్ష్మణ్

హైదరాబాద్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కులగణనపై ప్రవేశపెట్టిన నివేదిక తప్పుల తడకగా ఉందని.. పూర్తిగా విరుద్ధంగా ఉందంటూ బీజేపీ ఎంపీ లక్ష్మణ్ వ్యాఖ్యలు చేశారు. బుధవారం మీడియాతో మాట్లాడుతూ.. సామాజిక న్యాయం పట్ల రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉండి ఉంటే బిల్లు తీసుకొని వచ్చేవారన్నారు. ఓబీసీలపై వలకబోస్తున్న ప్రేమ బయట పడిందని విమర్శించారు. బీసీల లెక్కలను తగ్గించి చూపించారని మండిపడ్డారు. బీసీలను రాజకీయంగా అణిచివేయాలని చూస్తోందని - మిగతా3లో








ఇకపై ఛాట్ జీపీటీ, డీప్ సీక్

## వాడకాన్ని ఆపాలి

- అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు ఇకపై ఏఐ సాధనాలను ఉపయోగించటం మానుకోవాలి
- ఇక ఇప్పటికే భారత ప్రభుత్వం సొంత ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించేందుకు సన్నాహాలు
- ఆర్థికశాఖ ఆదేశించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు
- ఇప్పటికే ఇటలీ, ఆస్ట్రేలియా వంటి కొన్ని దేశాలు చైనాకు చెందిన డీప్ సీక్ వాడకంపై నిషేధాజ్ఞలు జారీ

# 58: 42 వాటానే తేల్చి చెప్పిన కేంద్రం

- మొండిగా వ్యవహరిస్తే ఫలితం లేదు
- కోర్టుకు వెళ్లినా జాప్యం తప్ప మరేమీ ఉండదు
- తెలుగు రాష్ట్రాలకు కేంద్రం మొట్టికాయలు
- పట్టువిడుపు ధోరణి ప్రదర్శించాలని రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం హితవు



న్యూఢిల్లీ

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు విడిపోయి దశాబ్ద కాలం దాటింది. అయినా సరే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తులు, అప్పుల పంపకాల ప్రక్రియ ఇంకా పూర్తికాలేదు. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లోని షెడ్యూల్ 9, 10లో ఉన్న సంస్థల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఎడతెగని పేచీ నెలకొంది. రాష్ట్రాలు, విభజన వ్యవహారాలపై నోడల్ ఏజెన్సీగా వ్యవహరించే కేంద్ర హోంశాఖ ఈ అంశంపై పలుమార్లు అనేక సమావేశాలు నిర్వహించినా ఫలితం లేకపోయింది. కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షతన హైలెవెల్ సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ చీఫ్ సెక్రటరీ కే. విజయా నంద్, తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి సహా రెండు రాష్ట్రాల నుంచి ఉన్నతాధికారులు ఈ - మిగతా3లో

## భారత్ చేరుకున్న వలసదారుల విమానం

- అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతున్న ట్రంప్ సర్కార్
- చట్టవిరుద్ధంగా దేశంలో ఉంటున్న భారతీయులను వెనక్కి పంపిన అమెరికా
- 205 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి అమృత్‌సర్ చేరుకున్న విమానం



# ఢిల్లీ పీఠం ఆ పార్టీదే

**న్యూఢిల్లీ:** నువ్వా-నేనా అనే రీతిలో 'ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల' యుద్ధం ముగిసింది. భారీగా పోలింగ్ నమోదు కావడంతో ప్రధాన పార్టీలైన ఆప్, బీజేపీ గెలుపుపై గట్టి ధీమాతో ఉన్నాయి. మరోవైపు.. పోలింగ్ ముగిసిన క్షణాల్లోనే ఎగ్జిట్ పోల్స్ అంచనాలు మొదలయ్యాయి. 27 ఏళ్ల తర్వాత బీజేపీ అధికారంలోకి రానున్నట్టు మెజారిటీ 'ఎగ్జిట్ పోల్స్' అంచనా వేశాయి. ఆప్, బీజేపీ మధ్య గట్టిపోటీ ఉంటుందని మ్యాట్రిజ్ సంస్థ చెప్పింది. కాంగ్రెస్ మాత్రం ఒకటి, రెండు సీట్లతో సరిపెట్టుకోవాల్సి వస్తుందని తేల్చేశాయి.

సీలంపూర్, జంగ్‌పూర్, అకోలా నియోజకవర్గాలు మినహా మిగతా ప్రాంతాల్లో ప్రశాంతంగా ముగిసింది. కాగా.. సాయంత్రం 5 గంటల వరకు 58 శాతం పోలింగ్ నమోదయ్యింది. పలు నియోజకవర్గాల్లో ఆప్, బీజేపీ అభ్యర్థుల మధ్య టఫ్ ఫైట్ ఉంది. గెలుపుపై అటు బీజేపీ, ఇటు ఆప్ నేతలు ధీమా వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ కూడా కొన్ని నియోజకవర్గాల్లో గట్టి పోటీ ఇస్తున్నట్లు పేర్కొంటున్నారు. కాగా.. ఢిల్లీలో అంచనాలను మించి పోలింగ్ శాతం నమోదవడంతో.. అంచనాల్లో పార్టీలు తలమునకలవుతున్నాయి. 2020 ఎన్నికల్లో సాయంత్రం 5 గంటల వరకు 44.52 శాతం పోలింగ్ నమోదైంది.. 2025లో సాయంత్రం 5 గంటల వరకు 58 శాతం పోలింగ్ గత ఎన్నికలతో పోలిస్తే



13 శాతం పోలింగ్ పెరిగింది.. పెరిగింది అనుకూల ఓటా..? ప్రతికూల ఓటా..? అంటూ ఆమ్ ఆద్మీ పార్టీ, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అంచనావేస్తున్నాయి.. ఈ క్రమంలోనే పోలింగ్ ముగియడంతో ఎగ్జిట్‌పోల్స్ విడుదలయ్యాయి..

ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలపై జాతీయ ఛానెల్స్ ఎగ్జిట్ పోల్స్ ప్రకటించాయి.. 2020 ఎన్నికలతో పోలిస్తే 13శాతం ఓటింగ్ పెరగడంతో.. ఇది గెలుపోటములపై ప్రభావం చూపనుందని పేర్కొంటున్నాయి.. ఈ సారి బీజేపీ, ఆప్ మధ్య గట్టి పోటీ ఉందని కొన్ని ఛానెళ్లు అంచనా వేశాయి.. మరికొన్ని.. బీజేపీకి అనుకూలంగా.. ఇంకొన్ని ఆప్ గెలిచే అవకాశం ఉందని పేర్కొన్నాయి..

### ప్రధాన సర్వే సంస్థలు ఏం చెప్పాయి?

ప్రధాన సర్వే సంస్థలైన పీపుల్స్ పల్స్, మ్యాట్రిజ్, జేవీసీ, పీ-మార్క్, పీపుల్స్ ఇన్‌సైట్, చాణక్య స్ట్రాటజీస్ సంస్థలు బీజేపీకే పట్టం కట్టాయి.

పీపుల్ పల్స్: బీజేపీకి 51-60, ఆప్ 10-19, కాంగ్రెస్ - జీరో

మ్యాట్రిజ్ : బీజేపీకి 35-40, ఆప్ 32-37, కాంగ్రెస్ 0-1

జేవీసీ : బీజేపీ 39-45, ఆప్ 22-23, కాంగ్రెస్ 0-2

పీ-మార్క్: బీజేపీ 39-49, ఆప్ 21-31, కాంగ్రెస్ 0-1

పీపుల్స్ ఇన్సైట్ : బీజేపీ 40-44, ఆప్ 25-29, కాంగ్రెస్ 0-1


ఛాణక్య స్ట్రాటజీస్ : బీజేపీ 39-44, ఆప్ 25-28, కాంగ్రెస్ 2-3

పోల్ డైరీ : బీజేపీ 42-50, ఆప్ 19-25, కాంగ్రెస్ 0-2

అయితే.. ఢిల్లీ ఎగ్జిట్‌పోల్స్ ప్రకారం.. బీజేపీకే స్పష్టమైన ఆధిక్యం కన్పిస్తోంది. 25 ఏళ్ల తరువాత ఢిల్లీలో బీజేపీ గెలుస్తుందని మెజారిటీ ఎగ్జిట్‌పోల్స్ చెబుతున్నాయి. ఓట్ల శాతం పెరగడంతో బీజేపీకి అనుకూలంగా ఉంటుందన్న భావన కన్పిస్తోంది. ఢిల్లీ మొత్తం 70 స్థానాలు కాగా మెజారిటీ దక్కాలంటే 36 స్థానాలు దక్కాలి. పోల్ ఆఫ్ పోల్స్‌లో కూడా బీజేపీకే ఆధిక్యం లభించింది.

# కుంభమేళలో మోడీ స్నానం

**లక్నో :** అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక మహాకుంభ మేళా ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తోంది. సరిగ్గా ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల వేళ.. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆధ్యాత్మిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాకు ప్రధాని మోదీ హాజరయ్యారు. ప్రపంచ వ్యాప్తంగా నలు దిక్కుల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ మహాకుంభమేళాలో పాల్గొన్నారు. సంగమ్ వద్ద బోట్ ఆయన విహారించారు. ప్రధాని త్రివేణి సంగమంలో పుణ్య స్నానం చేశారు. అనంతరం నదిలోకి దిగి గంగాదేవి ప్రార్థన, ప్రత్యేక పూజలు చేశారు. ప్రధాని చేతిలో రుద్రాక్ష జపమాల పట్టుకుని మంత్రాలు జపిస్తూ సంగమంలో స్నానం ఆచరించారు. ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా ప్రధానితో ఉన్నారు. ముందు ప్రయాగ్ రాజ్ విమానాశ్రయంలో దిగిన ప్రధాని నరేంద్ర మోదీ అక్కడ నుంచి అరైల్ ఘాట్‌కు వచ్చారు. ఘాట్ నుంచి పడవలో మహాకుంభమేళా జరుగుతోన్న స్థలానికి వచ్చారు. ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకున్న ప్రధాని మోదీ అక్కడి నుంచి అరైల్ ఘాట్‌కు వెళ్లారు. అరైల్ ఘాట్ నుంచి బోటులో ప్రయాణించి మహా కుంభమేళా జరుగుతున్న ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం గంగా, యమునా, సరస్వతి త్రివేణి సంగమంలో ప్రధాని మోదీ పుణ్యస్నానం ఆచరించారు. తిరిగి బోటులో ఆ ప్రాంతం నుంచి అరైల్ ఘాట్‌కు చేరుకున్నారు. ఆ తర్వాత అరైల్ ఘాట్ నుంచి ప్రయాగ్‌రాజ్ ఎయిర్‌పోర్టుకు చేరుకుని.. అక్కడి నుంచి తిరిగి ఢిల్లీ బయల్దేరుతారు. మోదీ పర్యటన నేపథ్యంలో ప్రయాగ్‌రాజ్ నగరంతోపాటు కుంభమేళా దగ్గర భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. ఇక జనవరి 13న ప్రారంభమైన మహాకుంభమేళా ఈ నెల 26న మహా శివరాత్రి రోజున ముగియనుంది. ప్రయాగ్‌రాజ్ మహాకుంభమేళాలో పుణ్యస్నానాలు చేసేందుకు త్రివేణి సంగమానికి పోటెత్తారు భక్తులు. ప్రయాగ్‌రాజ్ ఘాట్లన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. ఇప్పటి వరకు 38కోట్ల మంది కుంభమేళాకు వచ్చినట్లు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తెలిపింది. సామాన్యులతోపాటు అనేక మంది ప్రముఖులు కూడా ఈ





కుంభమేళాకు హాజరవుతున్నారు. అంతకుముందు, ప్రధాని మోదీ 2024 డిసెంబర్ 13న ప్రయాగ్‌రాజ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రూ.5,500 కోట్ల విలువైన 167 అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. మహా కుంభమేళా ప్రారంభమైన తర్వాత ప్రధాని మోదీ ప్రయాగ్‌రాజ్‌ను సందర్శించడం ఇదే తొలిసారి.

ప్రయాగ్ రాజ్‌లో గత నెల 13వ తేదీన మహాకుంభమేళా ప్రారంభమైంది. కుంభమేళాకు ప్రపంచ వ్యాప్తంగా భక్తులు తరలివస్తున్నారు. ఒక్క భారతదేశమే కాకుండా ఇతర దేశాల నుంచి కుంభమేళాకు వచ్చి పవిత్ర స్నానాలు చేస్తున్నారు. మహాకుంభ మేళా ఇంకా 20 రోజుల పాటు కొనసాగనుంది. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి వరకు కుంభమేళా జరగనుంది. ఈ రోజు ఉదయం 8 గంటల వరకు 39 కోట్లకు పైగా భక్తులు గంగా, యమునా, ఆధ్మాత్మిక సరస్వతి సంగమంలో పవిత్ర స్నానం ఆచరించారు.ప్రస్తుతం, మహా కుంభమేళా 24వ రోజు కొనసాగుతోంది. ఈ కుంభమేళాలో పాల్గొనేందుకు భక్తులు పోటేత్తి వస్తున్నారు.. గంగ, యమున, సరస్వతి సదులు కలిసే పవిత్ర త్రివేణీ సంగమం వద్ద కోట్లాది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కుంభమేళా ప్రారంభమైనప్పటి నుంచి ఇప్పటి వరకూ కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించారు. మహా కుంభమేళా ప్రారంభం నుంచి ఇప్పటి వరకూ 39 కోట్ల మంది భక్తులు పుణ్య స్నానాలు చేసినట్లు యూపీ అధికారులు తెలిపారు. కాగా.. ఈ రోజు ఉదయం 37 లక్షల మందికిపైగా భక్తులు పవిత్ర స్నానాలు చేసినట్లు అధికారులు పేర్కొన్నారు. అందులో 10 లక్షల మంది కల్పవాసీలు కూడా ఉన్నట్లు తెలిపారు. కాగా, సంక్రాంతి సందర్భంగా జనవరి 13న ప్రారంభమైన ఈ మహాకుంభమేళా ఫిబ్రవరి 26 శివరాత్రి రోజున ముగియనుంది. 45 రోజులపాటు సాగే ఈ కుంభమేళాలకు దాదాపు 50 కోట్ల మంది హాజరవుతారని ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం అంచనా వేసింది. అందుకు తగ్గట్లుగానే భక్తులును దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేసింది.

# భారత్ చేరుకున్న వలసదారుల విమానం

**న్యూఢిల్లీ:** అగ్రరాజ్యం అమెరికాలో కొత్తగా ఏర్పాటైన డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం అక్రమ వలసదారులపై ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ వలసదారులపై మొదటి నుంచి కఠినంగా ఉంటున్న ట్రంప్.. అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత నుంచి వారి గుర్తింపు, తరలింపు ప్రక్రియను వేగవంతం చేశారు. ఈ క్రమంలో కొంతమంది భారతీయులను కూడా వెనక్కి పంపిన సంగతి తెలిసిందే. సరైన ధ్రువపత్రాలు లేకుండా, చట్టవిరుద్ధంగా తమ దేశంలోకి



అడుగుపెట్టిన భారత పౌరులను ప్రత్యేక విమానంలో స్వదేశానికి పంపింది. దాంతో 205 మంది భారతీయులతో టెక్సాస్ నుంచి బయల్దేరిన అమెరికా సైనిక విమానం సీ-17 ఈరోజు మధ్యాహ్నం అమృత్‌సర్‌లోని ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టులో ల్యాండ్ అయింది. కాగా, ప్రత్యేక విమానంలో స్వదేశానికి వచ్చిన వారంతా పంజాబ్, దాని చుట్టుపక్కల రాష్ట్రాలకు చెందినవారని సమాచారం. అవసరమైన సోదాల అనంతరం వారిని విమానాశ్రయం నుంచి బయటకు పంపనున్నట్లు తెలుస్తోంది. ఇక రానున్న రోజుల్లో మరిన్ని విమానాలు అమెరికా నుంచి భారత్‌కు రానున్నాయని సంబంధిత అధికారులు వెల్లడించారు. ఇదిలాఉంటే... యూఎస్ హోంలాండ్ అధికారుల గణాంకాల ప్రకారం 20,407 మంది ఇండియన్స్ వద్ద సరైన ధ్రువపత్రాలు లేనట్లు తేలింది. వీరిలో 17,940 మందిని వెనక్కి పంపేందుకు తుది ఉత్తర్వులు జారీ చేశారు. 2,467 మంది ఈఆర్ఓ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రిమూవల్ ఆపరేషన్స్) నిర్బంధంలో ఉన్నారు. మొదటి విడతలో భాగంగా 205 మందిని వెనక్కి పంపించారు.

### యూఎస్ నుంచి భారత్ చేరిన వలసదారులు ఏ రాష్ట్రాల వారు? వారినేం చేస్తారు?

అమెరికా నుంచి అక్రమ భారతీయ వలసదారులతో అమృత్‌సర్ చేరుకున్న యూఎస్ ప్రత్యేక విమానం తొలి బ్యాచ్‌లో 104 మంది ఉన్నారు. భారతీయులతో టెక్సాస్ నుంచి బయలుదేరిన యూస్ మిలటరీ సీ-17 ట్రాన్స్‌పోర్ట్ ఎయిర్‌క్రాఫ్ట్ బుధవారం మధ్యాహ్నం 1.55 గంటలకు పంజాబ్‌లోని అమృత్‌సర్ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకుంది. తొలి బ్యాచ్‌లో 30 మంది పంజాబ్‌కు చెందిన వారున్నారు. హర్యానా, గుజరాత్‌లకు చెందిన వారు చెరో 33 మంది ఉన్నారు. మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్ నుంచి చెరో ముగ్గురు, ఛండీగఢ్‌కు చెందిన వారు ఒకరు ఉన్నారు. కాగా, డిపోర్టీలలో 25 మంది మహిళలు, 12 మంది మైనర్లు ఉన్నారు. వీరిలో నాలుగేళ్ల పిల్లాడు కూడా ఉన్నాడు. 25 ఏళ్ల వయస్సులోపు వారు 48 మంది వరకూ ఉన్నారు. వీరితో విమానంలో ప్రయాణించిన వారిలో 11 మంది సిబ్బంది, డిపోర్షన్ ప్రక్రియను పర్యవేక్షించేదుకు 45 మంది అమెరికా అధికారులు ఉన్నారు.

### పోలీసు భద్రతతో ప్రత్యేక బస్సుల్లో..


కాగా, విమానాశ్రయానికి చేరుకున్న వారిని నిర్బంధంలోకి తీసుకోవాలని ఎలాంటి ఆదేశాలు లేవని చెబుతున్నారు. డాక్యుమెంట్ల వెరిఫికేషన్, వైద్య పరీక్షలు పూర్తి చేసిన తర్వాత వారిని సంబంధిత రాష్ట్రాలకు పంపుతారని తెలుస్తోంది. డిపోర్టీలను కలుసుకునేందుకు వారి కుటుంబ సభ్యులెవరూ రాలేదని కూడా అధికారులు చెబుతున్నారు. డిపోర్టీలను సొంతిళ్లకు పంపేందుకు ప్రత్యేక బస్సులను ఆయన రాష్ట్ర ప్రభుత్వాలు ఏర్పాటు చేస్తాయని, వారి భద్రత కోసం పోలీసు సిబ్బందిని కూడా బస్సుల్లో పంపుతారని అంటున్నారు.

### ఎంతమంది యూఎస్‌లో ఉన్నారు?

యుఎస్‌లో వీసాగడువు ముగిసిపోయినా అక్కడే ఉండటం, సరైన డాక్యుమెంట్లు లేకుండా అక్రమంగా ఉంటున్న వారి సంఖ్య ఇతమిత్థంగా అధికారులు వెల్లడించడం లేదు. అయితే మెక్సికో, సాల్వడార్ తర్వాత చట్టవిరుద్ధంగా అమెరికాలో ఉంటున్న వారిలో ఎక్కువ మంది భారతీయులు ఉన్నారని, వీరి సంఖ్య సుమారు 7,25,000 ఉండొచ్చని 'ప్యూ రీసెర్చ్ సెంటర్' గణాంకాలు చెబుతున్నాయి.

## తేరే బాప్ అంటూ రెచ్చిపోయిన ఖర్గే

**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే రాజ్యసభలో తన ప్రసంగానికి బీజేపీ ఎంపీ, మాజీ ప్రధానమంత్రి చంద్రశేఖర్ కుమారుడు నీరజ్ శేఖర్ అడ్డుపడటంతో ఒక్కసారిగా సహనం కోల్పోయారు. "నేను మీ తండ్రి సమాకాలికుడిని. ఇంకా నువ్వు చిన్నపిల్లాడిడివే. కూర్చో" అని ఖర్గే గద్దించారు.



రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై జరిగిన చర్చలో ఖర్గే మాట్లాడుతూ, అమెరికా డాలర్‌తో రూపాయి విలువ పడిపోయిందని అన్నారు. వెంటనే నీరజ్ శేఖర్ ఆయన ప్రసంగానికి అడ్డుపడటంతో ఖర్గే ఒక్కసారిగా సహనం కోల్పోయారు. "నేను మీ తండ్రి (తేరేబాప్) సమకాలికుడిని. నువ్వేం మాట్లాడతావు? షట్ అప్ అండ్ సిట్" అని మండిపడ్డారు. దీంతో సభలో గందరగోళం తలెత్తింది. చైర్మన్ జగ్దీప్ ధన్‌ఖడ్ వెంటనే ఇరువర్గాలను శాంతపరచేందుకు ప్రయత్నించారు. చంద్రశేఖర్ ఈ దేశంలోనే పెద్ద నాయకులలో ఒకరని, ఆయన గౌరవానికి కొలమానాలు లేవని అన్నారు. మాజీ ప్రధానిపై ఖర్గే చేసిన సంబోధనను ఉపసంహరించుకోవాలని కోరారు. దివంగత చంద్రశేఖర్, తాను కలిసి ఒకేసారి అరెస్టు అయ్యామని, ఆ కారణంగానే మీ తండ్రి నా సమకాలికుడని చెప్పానని ఖర్గే వివరణ ఇచ్చారు. దీనిపై ధన్‌ఖడ్ స్పందిస్తూ, మీరు 'ఆప్‌కే బాప్' అనడాన్ని సమర్థించుకుంటున్నారా? మరొక గౌరవ సభ్యుడితో మాట్లాడుతూ మీరు 'ఆప్ కే బాప్' అనడం సరికాదు. దయచేసి మీ వ్యాఖ్యలు ఉపసంహరించుకోండి అని మరోసారి ఖర్గేను కోరారు. దీనిపై ఖర్గే తిరిగి మాట్లాడుతూ, ఎవరీ అవమానించడం తన అలవాటు కాదని, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌ను ఎన్నోసార్లు బీజేపీ అవమానించిందని గుర్తు చేశారు. స్నానం చేసేటప్పుడు రైన్‌కోట్ వేసుకుంటారని, ఆయన మాట్లాడరని, ప్రభుత్వాన్ని నడపలేరని ఎన్నోసార్లు సభ్యులు వ్యాఖ్యలు చేశారని, కానీ మన్మోహన్ మాత్రం దేశ ప్రయోజనాల దృష్ట్యా మౌనంగా ఉండిపోయారని అన్నారు. మౌని బాబా అని పిలిచినా ఆయన మాట్లాడలేదని, వ్యక్తులను అవమానపరచడం బీజేపీ అలవాటు అయితే, అవమానాలను భరించే అలవాటు తమదని అన్నారు. సమాజ్‌వాదీ పార్టీ మాజీ ఎంపీ అయన నీరజ్ చంద్రశేఖర్ 2019లో బీజేపీలో చేరారు. సోషలిస్ట్ అగ్రనాయకుల్లో ఒకరైన ఆయన తండ్రి చంద్రశేఖర్ 1990 అక్టోబర్ నుంచి 1991 జూన్ వరకూ ఆరు నెలలు దేశ ప్రధానిగా సేవలందించారు.

## అవినీతిని బయటపెట్టినందుకు ఐపీఎస్ పై హత్యాయత్నం

**చెన్నై :** ఎస్ఐ, కానిస్టేబుల్ ఉద్యోగ నియామకాల్లో జరిగిన అక్రమాలను వెలుగులోకి తీసుకొచ్చిన సీనియర్ మహిళా ఐపీఎస్ అధికారిణిపై హత్యాయత్నం సంచలనంగా మారింది. తనను హతమార్చేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ ఆమె డీజీపీకి రాసిన లేఖ వెలుగులోకి రావడంతో తీవ్ర కలకలం సృష్టిస్తోంది. తమిళనాడు జరిగిన ఈ ఘటనపై రాజకీయ దుమారం రేగుతోంది. డీజీపీ శంకర్ జివాల్‌కు అడిషినల్ డీజీపీ కల్పనా నాయక్ రాసిన లేఖ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గతేడాది జులై 29న చెన్నై నగరంలోని తన కార్యాలయం మంటల్లో కాలిబూడిదయ్యిందని, ఇది ప్రమాదవశాత్తూ జరిగింది కాదని ఆ లేఖలో ఏడీజీపీ పేర్కొన్నారు.తనను లక్ష్యంగా చేసుకుని జరిగిన హత్యాయత్నంగా అనుమానిస్తున్నట్లు ఆమె ఆరోపించారు. పోలీసు శాఖలో ఎస్ఐలు, కానిస్టేబుళ్లు, జైలువార్డెన్లు, ఫైర్ సిబ్బంది ఉద్యోగాల భర్తీలో జరిగిన అవకతవకలను బయటపెట్టిన కొద్ది రోజులకే ఈ ఘటన జరిగిందని సీనియర్ ఐపీఎస్ అధికారిణి లేఖలో తెలిపారు. కోర్టు ఉత్తర్వులను అధిగమించి ఎంపిక ప్రక్రియను అడ్డుకుని.. దానివల్ల జరగబోయే అప్రతిష్ట నుంచి రాష్ట్ర ప్రభుత్వాన్ని కాపాడానని చెప్పారు. అదే తన ప్రాణాలకు ముప్పు తెచ్చిపెట్టిందని కల్పనా నాయక్ ఆందోళన వ్యక్తం చేశారు. ఘటన జరిగిన రోజున కొద్ది నిమిషాలకు ముందు కార్యాలయానికి తాను వెళ్లుంటే ప్రాణాలు పోగొట్టుకునేదాన్ని అని చెప్పారు. ఉద్యోగాల ఎంపిక తన ఆమోదం లేకుండానే జరిగినట్లు ఆమె ఆరోపించారు.ఓ సీనియర్ పోలీసు అధికారి ప్రాణాలకే భద్రత లేనప్పుడు, సాధారణ పోలీసుల పరిస్థితి ఏంటి? అని నాయక్ ప్రశ్నించారు. ప్రమాదం జరిగిన 15 రోజుల తర్వాత ఆగస్టు 15న తాను డీజీపీకి లేఖ రాశానని, దాని ప్రతులను హోంశాఖ కార్యదర్శి, చెన్నై పోలీస్ కమిషనర్‌కు కూడా పంపినట్లు చెప్పారు. తనను లక్ష్యంగా చేసుకుని జరిగిన హత్యాయత్నంపై విచారణ జరపాలంటూ ఆరునెలల కిందటే ఆదేశించినప్పటికీ నివేదిక ఇంకా బయటపెట్టలేదన్నారు.అటు, ఏడీజీపీ కల్పనా నాయక్ ఆరోపణలపై డీజీపీ వివరణ ఇచ్చారు. ఆమె ఆఫీసులో చోటుచేసుకున్న అగ్ని ప్రమాదం వెనుక ఎలాంటి కుట్రలు లేవన్నారు. ఆ సంఘటన ప్రమాదంగానే భావిస్తున్నామని డీజీపీ శంకర్ జివాల్ తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే డీజీపీ ఆఫీసులో ఆమె ఫిర్యాదు చేశారని, దీనిపై ఎగ్మూరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారని వివరించారు. ఫోరెన్సిక్, అగ్నిమాపకశాఖ నిపుణులు, విద్యుత్ శాఖ అధికారుల ఘటనా స్థలిలో ఆధారాలు సేకరించినట్లు పేర్కొన్నారు.అటు, ఏడీజీపీ లేఖపై మాజీ సీఎం, ప్రతిపక్షనేత ఎడిప్పాడి పళనిసామి స్పందిస్తూ.. ఉద్యోగ నియమాకాల్లో అవినీతిని బట్టబయలు చేసిన ఓ సీనియర్ ఐపీఎస్ అధికారిణిపై హత్యాయత్నం జరగడంగ్ర్భాంతికి గురిచేసిందని అన్నారు. దీనిపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ఏం చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. దీనిపై మద్రాసు హైకోర్టు న్యాయమూర్తితో జ్యుడీషియల్ విచారణ జరిపించాలని పీఎంకే అధినేత ఎస్ రాందాస్ డిమాండ్ చేశారు.

## ఇకపై ఛాట్ జీపీటీ, డీప్ సీక్ వాడకాన్ని ఆపాలి

ఛాట్ జీపీటీ, డీప్ సీక్, గూగుల్ జెమిని వంటి విదేశీ ఏఐ యాప్‌ల వినియోగం భారతదేశంలో వేగంగా పెరుగుతోంది. వినియోగదారులు తమ పనిని సులభంగా, వేగంగా పూర్తిచేయడానికి ఈ యాప్‌లను విరివిగా ఉపయోగిస్తున్నారు. అయితే, ఏఐ టూల్స్ వినియోగించే సమయంలో డేటా భద్రత, గోప్యతకు సంబంధించి అందరి మదిలో అనేక రకాల ప్రశ్నలు, సందేహాలు తలెత్తుతున్నాయి. ఎందుకంటే ఏఐ యాప్స్ ఉపయోగించాలంటే తప్పనిసరిగా వినియోగదారులు తమ పరికరాల్లో డేటాకు యాక్సెస్‌ను తప్పక అనుమతించాల్సిందే. ఇది ఏఐ టెక్నాలజీ యాప్స్ వాడేవారి వ్యక్తిగత సమాచారం లీక్ అయ్యే ప్రమాదాన్ని పెంచుతుంది. జాతీయ భద్రత, సున్నితమైన, గోప్యమైన సమాచారానికి హాని కలిగిస్తుందనే ఉద్దేశంతోనే తమ ఉద్యోగులు ఛాట్ జీపీటీ, డీప్ సీక్ ఇక మీదట వాడకూడదని కఠిన ఆంక్షలు విధించింది కేంద్ర ఆర్థికశాఖ. ఛాట్ జీపీటీ, డీప్ సీక్, గూగుల్ జెమిని వంటి ఏఐయాప్‌లు వల్ల కలిగే ప్రయోజనాల కారణంగా భారతదేశంలో ఈ టెక్నాలజీ వేగంగా ప్రజాదరణ పొందింది. కంటెంట్ సృష్టికి, డేటా విశ్లేషణ, కోడింగ్, భాషా అనువాదం, ఇతర పనులలో వినియోగదారులకు ఎంతో సహాయపడుతోంది ఏఐ. అందుకే విద్యార్థులు, నిపుణులు, వ్యాపారవేత్తలలో ఈ యాప్‌ల వాడకం వేగంగా పెరుగుతోంది.

### ఉద్యోగులకు మార్గదర్శకాలు జారీ..

అధికారిక పనుల కోసం అన్ని మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు ఇకపై ఏఐ సాధనాలను ఉపయోగించటం మానుకోవాలని ఆపాలని కేంద్ర ఆర్థికశాఖ ఆదేశించినట్లు పలు జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి. ఇక ఇప్పటికే భారత ప్రభుత్వం సొంత ఏఐ సాంకేతిక పరిజ్ఞానాన్ని రూపొందించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు ఇటీవలే కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ ప్రకటించారు. అందుకు సంబంధించి సమగ్ర విధానాన్ని రూపొందించే ప్రక్రియ కూడా మొదలైంది. ఇప్పటికే ఇటలీ, ఆస్ట్రేలియా వంటి కొన్ని దేశాలు చైనాకు చెందిన డీప్ సీక్ వాడకంపై నిషేధాజ్ఞలు జారీ చేశాయి. ప్రభుత్వ కార్యాలయాల్లోని కంప్యూటర్లు, ఇతర పరికరాల్లో వాడుతున్న ఏఐ యాప్‌లు డేటా భద్రతకు, గోప్యతకు భంగం కలిగించవచ్చనే భయాందోళనే అందుకు ప్రధాన కారణం.

భారతదేశంలో ఓపెన్ ఏఐ చట్టపరమైన సవాళ్లు ఎదుర్కొంటోంది. అనేక దిగ్గజ మీడియా సంస్థలు ఏఐ కాపీరైట్ ఉల్లంఘనకు పాల్పడిందని ఆరోపణలు చేస్తూ కోర్టులో కేసులు దాఖలు చేశాయి. ఏఐక్రమంలోనే భారత ప్రభుత్వం ఏఐ వాడకంపై పరిమితులు విధిస్తూ నిర్ణయం తీసుకోవడపై సాంకేతిక నిపుణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఏఐసాధనాల వినియోగం పెరుగుతున్న కొద్దీ డేటా గోప్యత, సైబర్ భద్రతకు సంబంధించిన కేసులు కూడా విపరీతంగా పెరుగుతున్నాయని వారు చెబుతున్నారు. ప్రభుత్వం ప్రపంచదేశాలతో పోటీపడాలంటే స్వదేశీ ఏఐ పరిజ్ఞానంతో సురక్షితమైన ప్రత్యామ్నాయాన్ని అభివృద్ధి చేయడంపై దృష్టి పెట్టాలని వారు సూచిస్తున్నారు.

# క్రీడాకారులకు ప్రోత్సాహం




-మొదటిపేజీ తరువాయి

భారత జట్టును మరింతగా గెలిపించాలి" అంటూ ఆమెకు ప్రోత్సాహం అందించారు. తెలంగాణ నుంచి అంతర్జాతీయ స్థాయిలో మహిళా క్రికెటర్లు ఎదగడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని ఆయన హామీ ఇచ్చారు. ఐసీసీ అండర్-19 మహిళల టీ20 ప్రపంచ కప్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారిణి గొంగడి త్రిషకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.1 కోటి నజరానా ప్రకటించారు. అండర్-19 ప్రపంచ కప్ జట్టులోని మరో సభ్యురాలు ధృతి కేసరి, జట్టు ప్రధాన కోచ్ నౌషీన్, శిక్షకురాలు షాలినిలకు రూ.10 లక్షల చొప్పున ప్రోత్సాహకాన్ని అందజేయనున్నట్లు తెలిపారు. గొంగటి త్రిష ఈరోజు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆమెను సత్కరించారు. భవిష్యత్తులో దేశం తరపున మరింతగా రాణించాలని ఆకాంక్షించారు. టీ20 ప్రపంచ కప్ టోర్నీ ఆరంభం నుండి ఆల్‌రౌండ్ ప్రదర్శనతో త్రిష భారత్ కప్ గెలవడంలో కీలక పాత్ర పోషించింది.


**ధృతి కేసరికి రూ. 10 లక్షల నజరానా**

అండర్-19 మహిళల వరల్డ్ కప్ టీమ్‌లో సభ్యురాలిగా నిలిచిన మరో తెలంగాణ క్రీడాకారిణి ధృతి కేసరి ను కూడా సీఎం అభినందించారు. ఆమె ప్రతిభను గుర్తిస్తూ 10 లక్షల రూపాయల నగదు బహుమతి ప్రకటించారు.

**కోచ్, ట్రైనర్లకు కూడా ప్రోత్సాహం**

కేవలం క్రీడాకారులకే కాకుండా, వారిని తీర్చిదిద్దిన కోచ్‌లు, ట్రైనర్లకు కూడా గుర్తింపు ఇవ్వడం ప్రభుత్వం యొక్క లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా అండర్-19 మహిళల టీమ్ హెడ్ కోచ్ నౌషీన్, ట్రైనర్ షాలినిలకు చెరో 10 లక్షల నగదు ప్రోత్సాహకం ప్రకటించారు. మహిళా క్రీడాకారుల ఎదుగుదలకు తెలంగాణ ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. "మహిళా క్రికెట్‌ను మరింత అభివృద్ధి చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుంది. ఆటగాళ్లకు ఉత్తమ శిక్షణ, ప్రోత్సాహకాలు అందజేస్తుంది" అని తెలిపారు.

# 58: 42 వాటానే... తేల్చి చెప్పిన కేంద్రం




-మొదటిపేజీ తరువాయి

భేటీలో పాల్గొన్నారు. సుదీర్ఘంగా సాగిన ఈ సమావేశంలో ఆస్తులు, అప్పుల పంపకాల విషయంలో పట్టువిడుపు ధోరణి ప్రదర్శించాలని రెండు తెలుగు రాష్ట్రాలకు కేంద్రం హితవు పలికింది. మొండిగా వ్యవహరిస్తే ఫలితం లేదని, కోర్టుకు వెళ్లినా జాప్యం తప్ప మరేమీ ఉండదని సుతిమెత్తగా మొట్టికాయలు వేసింది. తదుపరి సమావేశం నాటికి షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన సంస్థల విభజన విషయంలో లీగల్ ఒపీనియన్‌తో రావాలని, వాటి పంపకాలకు సిద్ధంగా ఉండాలని సూచించింది. సమన్వయం, ఏకాభిప్రాయం, పట్టువిడుపు ధోరణితోనే అపరిష్కృత అంశాలకు పరిష్కారం వెతకాలని కేంద్ర హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ సూచించారు. రాష్ట్రాల విభజన అన్నాక ఉమ్మడి ఆస్తులు, అప్పులను కూడా పంచుకోవాల్సి ఉంటుందన్న విషయం అందరికీ తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌ను ప్రస్తుత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలుగా విభజించే క్రమంలో ఆస్తులు, అప్పులు, ఉద్యోగుల విభజన వంటి అంశాల్లో జనాభా దామాషా నిష్పత్తిని అనుసరించారు. అంటే రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉన్న జనాభా ప్రకారం 58:42 నిష్పత్తిలో.. అంటే 58 శాతం వాటా ఆంధ్రప్రదేశ్‌కు, 42 శాతం వాటా తెలంగాణకు దక్కేలా ప్రతిపాదనలు చేశారు. ఉమ్మడి రాష్ట్రంలోని ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఉద్యోగులు, రాష్ట్రంలో ఉన్న ఉమ్మడి ఆస్తులు, రాష్ట్రం వెలుపల ఉన్న ఉమ్మడి ఆస్తులు, విద్యా సంస్థలు, ఉమ్మడి రుణాలు వంటి అనేకాంశాలను ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం 2014లో పొందుపరిచి, వాటిని ఎలా విభజించుకోవాలో సూచించారు. ఈ ప్రకారం ఇప్పటికే అనేక ప్రభుత్వ విభాగాలు, వాటిలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, ఉమ్మడి నిధులు వంటివన్నీ విభజించుకుని పదేళ్లుగా ఎవరికి వారు పరిపాలన చేసుకుంటున్నారు. అయితే విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లో పొందుపరిచిన ప్రభుత్వ సంస్థలు, కార్పొరేషన్ల విభజన విషయంలోనే రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరడం లేదు. ఈ రెండు షెడ్యూళ్లలో ఆంధ్రప్రదేశ్ స్టేట్ సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఆగ్రో ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ స్టేట్ వేర్ హౌజింగ్ కార్పొరేషన్ వంటి పదుల కొద్ది సంస్థలు ఉన్నాయి. వీటిలో చాలా సంస్థల విభజన పూర్తయినప్పటికీ.. రెండు షెడ్యూళ్లలో పొందుపరిచిన సుమారు 20 సంస్థల విభజన విషయంలోనే పేచీ నెలకొంది. వివాదాస్పదంగా ఉన్న సంస్థల్లో మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్సెస్ ఇన్‌స్టిట్యూట్, తెలుగు అకాడమీ, ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ వంటి సంస్థలు ఉన్నాయి. వీటి పరిష్కారం కోసం షీలా బెడె నేతృత్వంలో కేంద్రం ఒక కమిటీని ఏర్పాటు చేసి విస్తృత సంప్రదింపుల తర్వాత కొన్ని సిఫార్సులు కూడా చేసింది. అయినా సరే.. రెండు రాష్ట్రాలు తమ వైఖరి విషయంలో మొండిపట్టుతో ఉన్నాయి. చాలా సంస్థలు హైదరాబాద్ కేంద్రంగా ఉండడంతో వాటికి సంబంధించిన స్థిరాస్తులు సైతం తెలంగాణ భూభాగంలోనే ఉన్నాయి. వీటితో పాటు ఎక్స్‌టర్నల్ ఎయిడెడ్ ప్రాజెక్ట్, కార్పొరేషన్లను విభజించే క్రమంలోనే పేచీ ఏర్పడుతోంది. ఆస్తుల్లో ఎక్కువ వాటా, అప్పుల విషయానికి వచ్చేసరికి తమకు సంబంధం లేదు అన్నట్టుగా రెండు రాష్ట్రాలు ప్రవర్తిస్తున్నట్టు తెలుస్తోంది. ఈ వైఖరిపైనే కేంద్ర హోంశాఖ అసహనంగా ఉంది. అందుకే హైలెవెల్ మీటింగ్‌లో పట్టువిడుపులు, ఇచ్చిపుచ్చుకొనే ధోరణి ప్రదర్శించాలని హితవు పలికింది.

## ఇక ముంబై, బెంగళూరు, చెన్నైలకు గంటే...

# వచ్చేస్తున్నాయ్... బుల్లెట్ ట్రైన్స్

**హైదరాబాద్ :** హైదరాబాద్ సిగలో మరో మణిహారం వచ్చి చేరనుంది. ఎన్నో రంగాల్లో అగ్రగామిగా నిలుస్తున్న హైదరాబాద్ నగరానికి త్వరలోనే బుల్లెట్ రైలు రాబోతోంది. దేశంలో ఇప్పటికే బుల్లెట్ రైలు నిర్మాణం కొనసాగుతుండగా.. ఆ ప్రాజెక్టులో ఇప్పుడు హైదరాబాద్ కూడా చేరింది. బుల్లెట్ రైలు కారిడార్ విస్తరణలో భాగంగా హైదరాబాద్‌కు కూడా బుల్లెట్ రైలు రానుంది. ఈ బుల్లెట్ రైలు పట్టాలెక్కితే.. ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలకు గంటల్లోనే చేరుకోవచ్చు. హైదరాబాద్ వాసులకు మరో అద్భుతమైన వార్త. ఇప్పటికే దేశంలో, ప్రపంచంలో హైదరాబాద్ పేరు మారుమోగిపోతుండగా.. తాజాగా మరో గొప్ప అవకాశం వచ్చింది. దేశంలో ప్రతిష్ఠాత్మకంగా రూపుదిద్దుకుంటున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టులో హైదరాబాద్ వరకు విస్తరించనున్నారు. దేశంలోని పలు కీలక నగరాలను కలుపుతూ నిర్మిస్తున్న ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్టులో భాగంగా.. హైదరాబాద్‌లోనూ బుల్లెట్ రైలు పరుగులు పెట్టనుంది. ఈ బుల్లెట్ రైలు నిర్మాణం పూర్తి అయితే.. హైదరాబాద్ నుంచి చెన్నై, బెంగళూరు, ముంబై నగరాలకు మరింత వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి రానుంది. కేవలం రెండు గంటల్లోనే హైదరాబాద్ నుంచి బెంగళూరుకు చేరుకోవచ్చని సంబంధిత వర్గాల ద్వారా తెలుస్తోంది. దేశంలోని ప్రధాన నగరాల మధ్య నిర్మిస్తున్న బుల్లెట్ రైలు ప్రాజెక్టులో మరో కీలక అడుగు పడింది. హైదరాబాద్-ముంబై మధ్య 709 కిలోమీటర్ల మేర హైస్పీడ్ కారిడార్ నిర్మించాలని రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. ఈ బుల్లెట్ రైలు కారిడార్‌ను బెంగళూరు వరకు విస్తరించాలని భావిస్తోంది. దీంతోపాటు మైసూరు-చెన్నై మధ్య నిర్మించాలని నిర్ణయించిన హైస్పీడ్ రైలు కారిడార్‌ను కూడా హైదరాబాద్ వరకు విస్తరించాలని రైల్వే శాఖ యోచిస్తోంది. ఇదే జరిగితే హైదరాబాద్ నుంచి ముంబై, చెన్నై, బెంగళూరు నగరాలకు మధ్య ప్రయాణ దూరం భారీగా తగ్గనుంది. ప్రస్తుతం దేశంలోనే మొట్టమొదటి బుల్లెట్ రైలు మార్గాన్ని ముంబై-అహ్మదాబాద్ మధ్య నిర్మిస్తున్నారు. అతి త్వరలోనే ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు. జపాన్ సంస్థ టెక్నాలజీ, ఆర్థిక సాయంతో ఈ హైస్పీడ్ రైల్ కారిడార్‌ను రైల్వే శాఖ నిర్మిస్తున్నారు. ఈ ముంబై-అహ్మదాబాద్ మార్గంలో జపాన్ తయారు చేసిన బుల్లెట్ రైలు పరుగులు పెట్టనుంది. ఆ తర్వాతి దశలో మరిన్ని



హైస్పీడ్ రైల్ కారిడార్లను దేశంలో నిర్మించేందుకు రైల్వే శాఖ తీవ్ర కసరత్తులు చేస్తోంది. ఇందులో హైదరాబాద్-ముంబై బుల్లెట్ రైలు.. హైదరాబాద్-బెంగళూరు బుల్లెట్ రైలు.. హైదరాబాద్-చెన్నై బుల్లెట్ రైలు మార్గాలు ఉన్నాయి. వీటిలో హైదరాబాద్-చెన్నై, హైదరాబాద్-బెంగళూరు కారిడార్లను ఎలివేటెడ్, అండర్‌గ్రౌండ్ మార్గాల్లో నిర్మించనున్నట్లు తెలుస్తోంది. హైదరాబాద్-బెంగళూరు నగరాల మధ్య దూరం 618 కిలోమీటర్లు కాగా.. సాధారణ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో ప్రయాణిస్తే ప్రయాణ సమయం 11 గంటలు ఉంటుంది. అదే వందే భారత్ రైలులో వెళ్తే ఎనిమిదిన్నర గంటల్లో చేరుకోవచ్చు. కానీ.. ఈ బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే మాత్రం.. హైదరాబాద్ నుంచి బెంగళూరుకు కేవలం 2 గంటల్లోనే చేరుకునే వెసులుబాటు లభిస్తుందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. అలాగే హైదరాబాద్-చెన్నై మధ్య దూరం 757 కిలోమీటర్లు కాగా.. సాధారణ ఎక్స్‌ప్రెస్ రైళ్లలో అయితే 15 గంటలు ప్రయాణించాల్సి ఉంటుంది. ఇక బుల్లెట్ రైలు అందుబాటులోకి వస్తే మాత్రం రెండున్నర గంటల్లోనే హైదరాబాద్ నుంచి చెన్నైకి చేరుకోవచ్చు. అయితే ఈ ప్రాజెక్టులు పూర్తయ్యేందుకు 10 నుంచి 13 ఏళ్లు పడుతుందని రైల్వే అధికారులు అంచనా వేస్తున్నారు.

## మాజీ మంత్రి హరీశ్ రావుకు భారీ ఊరట

-మొదటిపేజీ తరువాయి

తాజాగా వాటిని పొగడిస్తూ ఈనెల 12 వరకూ అరెస్టు చేయవద్దని చెప్పింది. విచారణ సందర్భంగా ఈనెల 12న సీనియర్ లాయర్‌తో వాదనలు వినిపిస్తామని పబ్లిక్ ప్రాసిక్యూటర్ గడువు కోరారు. కాగా, ఇదే కేసులో అరెస్టయిన టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్ రావు, అడిషనల్ ఎస్పీ భుజంగరావుకు తెలంగాణ హైకోర్టు ఇటీవల షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో మ్మొదట వారు నాంపల్లి కోర్టును ఆశ్రయించగా.. బెయిల్ పిటిషన్‌ను రెండు సార్లు తిరస్కరించింది. దీంతో ఇద్దరూ తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. పది నెలలుగా జైలులో ఉన్నామని, అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా బెయిల్ మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు వారికి షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. రూ.లక్ష పూచీకత్తుతో రెండు షూరిటీలూ సమర్పించాలని ఆదేశించింది. అలాగే వ్యక్తిగతమైన పాస్ పోర్టులు సైతం సమర్పించాలని చెప్పింది. కేసు దర్యాప్తు కొనసాగుతున్న దృష్ట్యా పోలీసులకు సహకరించాలని, సాక్షులను ప్రభావితం చేయ్యొద్దంటూ భుజంగరావు, రాధాకిషన్ రావును హైకోర్టు ఆదేశించింది.

## ఇది భారీ కుట్ర



-మొదటిపేజీ తరువాయి

ఆరోపించారు. హిందూ బీసీలు, ముస్లిం బీసీలు అని పెట్టారని తెలిపారు.

**వారి మన్నన పొందడానికే...**

బీఆర్ఎస్ చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో 52 శాతం బీసీలు అని అప్పుడు కేసీఆర్ చెప్పారని.. ఇప్పుడు బీసీలను 42 శాతానికి తగ్గించారన్నారు. లేస్తే రాహుల్ గాంధీ రాజ్యాంగం పుస్తకం పట్టుకుని తిరుగుతారని.. కనీసం అవగాహన ఉండాలన్నారు. 10 శాతం ముస్లిం బీసీలు, 36 శాతం హిందూ బీసీలు అని పెట్టారని.. ఇది ఒక భారీ కుట్ర అంటూ విరుచుకుపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకటే అని.. ముస్లిం మన్నన పొందడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. ముస్లిం బీసీలు, హిందూ బీసీలు అంటూ రాజ్యాంగ విరుద్ధమైన అంశాన్ని చేర్చారన్నారు. బీఆర్ఎస్ అంబేద్కర్ మతపరమైన రిజర్వేషన్లకు వ్యతిరేకమన్నారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని పట్టుకొని తిరగడం కాదని..చదివితే రాజ్యాంగంలో ఏం ఉందో తెలుస్తుందని వ్యాఖ్యలు చేశారు.

**నెహ్రూ, ఇందిరా చరిత్ర తెలుసుకో...**

కాంగ్రెస్ ముస్లింల ప్రాపకం కోసం బీసీల హక్కులను కాలరాస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ఆర్ 4 శాతం ముస్లింలకు అప్పనంగా బీసీలకు దక్కాల్సిన రిజర్వేషన్లు కట్టబెట్టారన్నారు. కాంగ్రెస్ కు బీసీలను మోసం చేయడం కొత్తేమికాదని దుయ్యబట్టారు. రాహుల్ గాంధీ.. నెహ్రూ, ఇందిరాగాంధీ చరిత్ర తెలుసుకోవాలని హితవు పలికారు. కుల ఆధారిత రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నెహ్రూ లేఖ రాస్తే, రాజీవ్ గాంధీ లోక్‌సభలో దానిపై మాట్లాడారని.. అది చరిత్ర అని చెప్పారు. కామారెడ్డి సభలో ఇచ్చిన డిక్లరేషన్ హామీ అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీసీలను మోసం చేస్తామంటే బీజేపీ సహించదన్నారు. నీట్‌లో మోడీ 20 శాతం రిజర్వేషన్లు కలిపించారని.. మోడీ బీసీలను ఆదుకుంటున్నారని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు.

## చల్లటి బీరులో చెత్త,,,

**కరీంనగర్ :** కూల్ కూల్ బీరు అందుకున్నాడు. ఫ్రెండ్స్ తో కూర్చున్నాడు. సినిమా స్టైల్ లో బీరు సీసా ఓపెన్ చేశాడు. ఇంకేముంది అతని నాలుక రపరపమంది. ఒక చుక్క గొంతులో వేసుకున్నాడు. ఏదో టేస్ట్ తేడాగా ఉండడంతో, మళ్లీ సీసాలో చూశాడు, ఇంకేముంది పరుగుపరుగున వైన్స్ షాప్ వద్దకు చేరుకున్నాడు. పాపం అంతలోనే ఏం జరిగిందని అనుకుంటున్నారా.. అయితే ఈ కథనం చదవాల్సిందే. ఓ యువకుడు ఆశగా బీరు సీసా కొనుగోలు చేసి చివరకు ఖంగుతిని, ఏకంగా ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేసేవరకు వెళ్లాడు. అంతలా ఆ బీరు ప్రియుడికి కోపం రావడానికి పెద్ద కారణమే ఉంది. అయితే సదరు వైన్స్ షాపు యజమాని ఇచ్చిన సమాధానంతో ఆగ్రహం వ్యక్తం చేసిన యువకుడు ఫిర్యాదు వరకు వెళ్లాడు. ఎట్టకేలకు అధికారులు కూడ ఆ బీరులోని కాస్త సేకరించి శాంపిల్స్ కు పంపించేందుకు సిద్దమవుతున్నారు పెద్దపల్లి జిల్లా రంగం పల్లి లోని శ్రీ వెంకటేశ్వర వైన్స్ లో శ్రీనివాస్ అనే యువకుడు బీరు కొనుగోలు చేశాడు. స్నేహితులతో కలిసి తాగేందుకు సిద్దమయ్యాడు. అంతలోనే బీరు లో ఉన్న చెత్తను గమనించి షాక్ కు గురయ్యాడు. అప్పటికే కొంత బీరు తాగిన యువకుడు స్థానిక వైన్స్ షాపు నిర్వాహకులను నిలదీశాడు. తమకు సంబంధం లేదని యాజమాని నిర్లక్ష్యంగా సమాధానం ఇచ్చారట. దీంతో శ్రీనివాస్, ఎక్సైజ్ అధికారులకు ఫిర్యాదు చేశాడు. షాంపిల్ సేకరించి ల్యాబ్ పంపుతామని ఎక్సైజ్ అధికారులు తెలిపినట్లు సమాచారం. జిల్లాలో తరుచూ ఇలాంటి ఘటనలే చోటు చేసుకుంటుండగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని మద్యం ప్రియులు డిమాండ్ చేస్తున్నారు. ఒకటి కాదు రెండు కాదు ఇటీవల ఇలాంటి ఫిర్యాదులు కోకొల్లలు వస్తున్నాయని బీరు ప్రియులు ఆరోపిస్తున్నారు. మరి తయారీలో తేడా జరుగుతోందా? లేక మరెక్కడైనా తప్పు జరుగుతుందా అన్నది ఎక్సైజ్ శాఖ అధికారులు తేల్చాల్సి ఉంది. రానున్నది ఎండాకాలం. బీర్లకు గిరాకీ ఎక్కువ. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం కూడ, నాణ్యతా ప్రమాణాలు పాటించని బీర్ల యాజమానులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ వినిపిస్తోంది. ఇప్పటికైనా బీరు త్రాగే వారు తస్మాత్ జాగ్రత్త.. ఒకసారి చెక్ చేయండి.. లేకుంటే ప్రాణాలు పోతాయని హెచ్చరిస్తున్నాడు శ్రీనివాస్.

## టూరిస్ట్ సెంటర్‌గా పాకాల...

**ఖమ్మం :** చుట్టు దట్టమైన అడవి. మధ్యలో వెండి రంగులో మెరిసే సరస్సు. విభిన్న జాతుల పక్షుల కిలకిలరావాలు. ఇవీ పాకాల ప్రత్యేకతలు. ఎప్పుడో కాకతీయుల కాలంలో నిర్మించిన సరస్సు.. ఇప్పటికీ ఎంతోమంది రైతులకు సాగునీరు అందిస్తోంది. వేలాది ఎకరాలకు ప్రాణం పోస్తోంది. కానీ.. కొందరి స్వార్థం కారణంగా.. ఈ ప్రాంతానికి ఉన్న ప్రత్యేకతలు కనుమరుగు అవుతున్నాయి. ఈ నేపథ్యంలో.. కేంద్ర ప్రభుత్వ కీలక నిర్ణయం తీసుకుంది. పాకాల చుట్టూ ఉన్న ప్రాంతాలను కేంద్ర ప్రభుత్వం ఎకో సెన్సిటివ్ జోన్‌గా ప్రకటించింది. ఈ మేరకు ఇటీవలే నోటిఫికేషన్‌ను జారీ చేసింది. వరంగల్, ములుగు, మహబూబాబాద్ జిల్లాల పరిధిలో పాకాల అడవులు విస్తరించి ఉన్నాయి. ఈ అడవులను పరిరక్షించేందుకు.. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వ శాఖ.. తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతికుమారి ఆధ్వర్యంలో పర్యవేక్షణ కమిటీని నియమించిందిఈ కమిటీలో తెలంగాణ చీఫ్ వైల్డ్ లైఫ్ వార్డెన్, పర్యావరణ శాఖ కార్యదర్శి, అటవీశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, వ్యవసాయ శాఖ కార్యదర్శి, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి ఎక్స్ అఫీషియో సభ్యులుగా ఉంటారు. పర్యావరణ పరిరక్షణ కోసం పనిచేసే స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి, తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు, యూనివర్సిటీకి చెందిన జీవావరణ శాస్త్ర అధ్యాపకులు, జిల్లా కలెక్టర్, జీవ వైవిధ్య బోర్డు సభ్యులు, అటవీశాఖ డీఎఫ్ఓ, పర్యావరణ శాఖ డైరెక్టర్ కూడా ఈ కమిటీలో ఉంటారు. సెన్సిటివ్ ఎకో జోన్‌గా ప్రకటించడంతో.. అధికారుల పర్యవేక్షణ పెరుగుతుంది. క్వారీయింగ్‌లను బంద్ చేయిస్తారు. ఇక్కడి వాగుల్లో ఇసుకను తీసేందుకు అనుమతించరు. అడవిని అభివృద్ధి చేసేందుకు ఎకో టూరిజం సర్క్యూట్‌ను ఏర్పాటు చేస్తారు. కొత్తగా పరిశ్రమలు, డ్యామ్‌ల నిర్మాణానికి కూడా అనుమతి ఇవ్వరు. కొండలు, గుట్టల వద్ద రాళ్లు కొట్టడాన్ని అనుమతించరుపాకాల అటవీ ప్రాంతంలో చాలా గ్రామాలు, గూడెలు ఉన్నాయి. ఇప్పటికే వందలాది ఎకరాల్లో చెట్లను నరికేసి పంటలు సాగుచేస్తున్నారు.

సంపాదకీయం

# వాణిజ్య పోరుకు తెర తీసిన ట్రంప్

డోనాల్డ్ ట్రంప్ ఎన్నికల ముందు నుంచీ ప్రకటించినట్లుగానే ప్రపంచ వాణిజ్య పోరుకు తెర తీశాడు. తన పన్నులను వ్యతిరేకించే విదేశమైనా లేక అమెరికాలో ఉన్న కంపెనీ అయినా సరే వారంతా చైనా అదుపులో ఉన్నట్లే అన్నాడు. ఇది రాసిన సమయంలో చెప్పిన మాటలకు, పాఠకులకు చేరే సమయానికి మార్పులు, విస్తరణ జరిగే రీతిలో ట్రంప్ వేగం కనిపిస్తోంది. కెనడా, మెక్సికోల మీద విధించిన పన్నుల అమలు కొంత కాలం వాయిదా వేస్తామనంటతో పాటు 'ఐరోపా మీద త్వరలో విధిస్తా, వారు అమెరికా పట్ల భయంకరంగా వ్యవహరించారు, లాభాలకు ఒక అవకాశంగా తీసుకున్నారు, చైనా మీద ప్రకటించిన మొత్తాన్ని పెంచుతా' అన్నాడు. స్వంత జనాలు, కంపెనీలతో పాటు ప్రపంచ వృద్ధికి నష్టం. అమెరికా పలుకుబడికీ దెబ్బ అన్న అనేక మంది ఆర్థికవేత్తల హెచ్చరికలను ఖాతరు చేయటం లేదు. కెనడా, మెక్సికోలపై 25 శాతం, చైనా వస్తు దిగుమతుల మీద పది శాతం పన్ను విధిస్తూ ఫిబ్రవరి ఒకటవ తేదీన ఉత్తర్వులు జారీ చేశాడు. ఇప్పటి వరకు వెల్లడైన వైఖరులను చూస్తే అదిరించి బెదిరించి దారికి తెచ్చుకోవాలన్న ఎత్తుగడ కనిపిస్తోంది. పన్నులను వ్యతిరేకిస్తున్న వారు ఎవరైనా కుహనా వార్తల వాల్‌స్ట్రీట్ జర్నల్, స్టాక్ మార్కెట్‌లో పెట్టుబడులు పెట్టే (హెడ్జ్ ఫండ్స్) వారు లేదా సంస్థలు చైనా అదుపుల్లో ఉన్నట్లే అన్నాడు. తన నిర్ణయాలకు అద్భుత స్పందన వస్తున్నదని చెప్పుకున్నాడు. ఇతర దేశాలకు రాయితీల రూపంలో అమెరికా లక్షల కోట్ల డాలర్లు నష్టపోతున్నదన్నాడు. జనాలకు ఆర్థికంగా కొంత నొప్పి కలగవచ్చుగానీ అమెరికా ప్రయోజనాలకు ఆ మాత్రం భరించక తప్పదన్నాడు. దక్షిణాఫ్రికా భూములను గుంజుకుంటున్నదని, కొన్ని సామాజిక తరగతుల పట్ల చెడుగా వ్యవహరిస్తోందని ఆరోపిస్తూ, ఆ దేశానికి రానున్న రోజుల్లో నిధులు నిలిపివేస్తామని, గతంలో ఇచ్చిన వాటి మీద దర్యాప్తు చేస్తామని చెప్పాడు. ఖండనలతో పాటు యావత్ ప్రపంచం అప్రమత్తమై ఎలా ఎదుర్కోవాలా అన్న శోధనలో పడింది. అక్రమంగా దిగుమతి అవుతున్న ఫెంటానిల్ నిరోధానికి జాతీయ అత్యవసర పరిస్థితిని ట్రంప్ ప్రకటించాడు. కృత్రిమ సింథటిక్, నల్లమందుతో తయారు చేసే నొప్పి నివారణ, మత్తు మందును ఫెంటానిల్ అని పిలుస్తున్నారు. దీన్ని ఔషధంగా వినియోగించటానికి అనుమతి ఉంది. మాదక ద్రవ్యంగా కూడా వినియోగిస్తున్నారు. అక్రమంగా దిగుమతి అవుతున్న ఫెంటానిల్ అమెరికాలో లక్షల మంది ప్రాణాలు తీసిందని అధ్యక్ష భవన మీడియా కార్యదర్శి కారోలిన్ లీవిట్ ఆరోపించారు. డోనాల్డ్ ట్రంప్ అంటే అమెరికా, అమెరికా అంటే ట్రంప్ అన్నట్లుగా పరిస్థితి తయారు కావటంతో కొంత మంది ఇప్పుడు 'ట్రంపెరికా' అని పిలుస్తున్నారు. తాము చర్చలను తప్ప ఘర్షణను కోరుకోలేదని, కానీ ప్రతికూల చర్యలకు పూనుకోక తప్పటంలేదని మెక్సికో అధ్యక్షురాలు క్లాడియా షియిన్‌బామ్ ఎక్స్ ద్వారా ప్రకటించారు. మెక్సికో ప్రయోజనాల రక్షణకు అవసరమైన చర్యలన్నింటినీ తీసుకోవాలని తమ ఆర్థిక మంత్రిని కోరినట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల ముఠాలతో మెక్సికో ప్రభుత్వం కుమ్మక్కు అయినందునే తాము పన్నులు విధించాల్సి వస్తోందంటూ అధ్యక్ష భవనం చెప్పిన సాకును ఆమె ఖండించారు. అమెరికా నుంచి దిగుమతి అయ్యే ఏఏ వస్తువులను లక్ష్యంగా చేసుకోవాలో ఇంకా వెల్లడించలేదు. స్వతంత్ర మెక్సికో చరిత్రలో జరిగిన అతి పెద్ద దాడులలో ఇదొకటని, అమెరికా–కెనడా–మెక్సికో కుదుర్చుకున్న ఒప్పందానికి ఇది విరుద్ధమని పాలక పార్టీ నేత రికార్డో, ఆర్థిక మంత్రి ఎబ్రార్డ్ ప్రకటించాడు. తాము నష్టపడతామని, వారికీ అదే జరుగుతుందన్నారు. ప్రస్తుతం అమెరికాకు ఎగుమతుల్లో చైనాతో మెక్సికో పోటీ పడుతోంది. మూడో వంతు మెక్సికో జిడిపి అమెరికాకు ఎగుమతులపై ఆధారపడి ఉంది. ఎగుమతి, దిగుమతుల్లో మెక్సికో వాణిజ్య మిగుల్లో ఉంది. అమెరికా నుంచి దిగుమతి చేసుకొనే పంది మాంసం, జున్ను, వ్యవసాయ ఉత్పత్తులు, ఉక్కు, అల్యూమినియం వస్తువుల మీద ఐదు నుంచి 20 శాతం వరకు పన్నులు విధించాలని ఆలోచిస్తున్నది. బీరు, వైన్, పండ్లు, పండ్ల రసాలతో సహా అమెరికా నుంచి వచ్చే వస్తువులపై 25 శాతం పన్ను విధించనున్నట్లు కెనడా ప్రధాని జస్టిన్ ట్రుడేవ్ ప్రకటించాడు. తొమ్మిది వేల కిలోమీటర్ల దూరం ఉన్న సరిహద్దులో ఇరు దేశాల వాణిజ్య లావాదేవీలు రోజుకు రెండున్నర బిలియన్ల డాలర్ల మేర జరుగుతున్నాయి. పన్నుల విధింపు తమ మీద ఆర్థిక యుద్ధం ప్రకటించటం, రెండు దేశాల మధ్య ఉన్న చారిత్రక బంధాన్ని ఉల్లంఘించటమే అంటూ దీన్ని తాము, కెనడియన్లతో కలసి ప్రతిఘటిస్తామని బ్రిటీష్ కొలంబియా ప్రధాని డేవిడ్ ఇబై ప్రకటించాడు. డాలర్‌కు డాలర్ అన్న పద్ధతిలో దెబ్బ తీస్తామని కెనడాలోని ఓంటారియో రాష్ట్ర నేతలు చెప్పారు. తమ మీద అడ్డగోలుగా పన్ను విధిస్తే గట్టిగా ప్రతిస్పందిస్తామని ఐరోపా యూనియన్ ప్రతినిధి వ్యాఖ్యానించాడు. ట్రంప్ చర్యను ఖండిస్తూ చర్చలకు ద్వారాలను తెరిచే ఉంచామని చైనా వాణిజ్య, ఆర్థిక మంత్రిత్వ శాఖలు ప్రకటించాయి. ప్రపంచ వాణిజ్య సంస్థలో పన్నుల విధింపును సవాలు చేస్తామని ప్రకటించాయి. ఫెంటానిల్ అమెరికా సమస్య. దాని మీద ఏ చర్య తీసుకున్నా తాము మద్దతు ఇస్తామని చైనా స్పష్టం చేసింది. తాము ఇప్పటికే అమెరికాకు సహకరిస్తున్నామని, గణనీయమైన ఫలితాలు కూడా వచ్చాయన్నారు. ట్రంప్ పన్నులు చైనా ఆర్థిక వ్యవస్థకు పెద్ద దెబ్బ కాదని వాణిజ్య రంగ నిపుణులు చెబుతున్నారు. ప్రపంచ ఆర్థిక రంగం మీద అమెరికా పన్నులు ఎలాంటి ప్రభావితం కలిగిస్తాయో అన్న ఆందోళన చెందుతున్నట్లు జపాన్ ఆర్థిక మంత్రి కాటో చెప్పాడు. తమ మీద ప్రభావం ఎలా ఉంటుందో చూసి తగిన చర్యలు తీసుకుంటామన్నాడు. మెక్సికోలో ఉత్పత్తి కేంద్రాలున్న దక్షిణ కొరియా కంపెనీల మీద ఎలాంటి ప్రభావం పడుతుందో సన్నిహితంగా గమనించాలని ఆ దేశ తాత్కాలిక అధ్యక్షుడు చోరు శాంగ్ మోక్ ప్రభుత్వ సంస్థలను ఆదేశించాడు. కొన్ని కంపెనీలు అమెరికాలో ఉత్పత్తి జరపాలని ఆలోచిస్తున్నాయి. పిజా, కార్ల ధరలు పెరుగుతాయి సిద్ధంగా ఉండండి అంటూ అమెరికా సెనెట్‌లో ప్రతిపక్ష డెమొక్రటిక్ పార్టీ సెనెటర్ చార్లెస్ షుమర్ హెచ్చరించాడు. కార్ల విడి భాగాల దిగుమతులపై పన్ను విధించి ధరలు పెరిగేందుకు దోహదం చేయవద్దని అమెరికన్ ఆటోమోటివ్ పాలసీ మండలి అధ్యక్షుడు మాట్ బ్లంట్ కోరాడు. పరిణామాలు, పర్యవసానాలను ఎదుర్కొనేందుకు భారత్‌తో సహా వర్ధమాన దేశాలన్నీ సిద్ధం కావాలని కోటక్ మహీంద్ర బ్యాంక్ స్థాపకుడు ఉదరు కోటక్ కోరారు. తమకు నష్టం చేసే దేశాలన్నింటి మీద పన్నులు వేస్తానని ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే. అమెరికా వస్తువులను అన్యాయంగా భారత్ అడ్డుకుంటున్నదని ఆరోపించాడు. ట్రంప్ పన్నులతో జరిగేదేమిటి అన్న చర్చ ఎన్నికలకు ముందే ప్రారంభమైంది. బస్తీ మే సవాల్ అంటూ అన్ని దేశాల మీద తొడగొట్టిన కారణంగా మిగతా దేశాలన్నింటికీ కలిపి ఎంత నష్టం జరుగుతుందో ఒక్క అమెరికాకు అంత ఉంటుంది. ఏ ఏ వస్తువుల మీద పన్నులు విధిస్తారు, చేసిన ప్రకటనలు, ఇచ్చిన ఆదేశాలకు ట్రంప్ కట్టుబడి ఉంటాడా అన్నది కూడా చూడాల్సి ఉంది. బెదిరించటం వెనక్కు తగ్గటం అతని చరిత్ర. తొలిసారి అధికారానికి వచ్చినపుడు అక్రమ వలసలను నివారించటంలో విఫలమైనందున మెక్సికో వస్తువులపై ఐదు నుంచి 25 శాతం పన్నులు విధిస్తానని ప్రకటించాడు. తరువాత వెనక్కు తగ్గాడు. నిఘంటువులో దేవుడు, ప్రేమ, మతం తరువాత అందమైన పదం పన్నులు అని ట్రంప్ వర్ణించాడు. అమెరికా చరిత్రలో 1890 దశకంలో 25వ అధ్యక్షుడు విలియమ్ మెకన్లీ ఎడాపెడా పన్నులు విధించిన నేతగా నమోదయ్యాడు. ఇప్పుడు ట్రంప్ అదే బాటలో నడుస్తున్నట్లు వర్ణిస్తున్నారు. ఇప్పటికే పెద్ద ఎత్తున లోటు బడ్జెట్‌తో ఉండగా పన్నులు తగ్గించాలని ట్రంప్ తలపెట్టాడు. తద్వారా వచ్చిన నష్టాన్ని విదేశీ దిగుమతులపై పన్ను విధింపుతో పూడ్చాలని చూస్తున్నాడు. అయితే దానికి దేశ కార్మిక వర్గాన్ని ఫణంగా పెట్టాలని చూస్తున్నాడు. దిగుమతి పన్నులు వేల కోట్ల డాలర్లు బహుశా లక్షల కోట్లు కూడా తమ ఖజానాలోకి వచ్చిపడవచ్చని ప్రపంచ ఆర్థిక వేదిక సమావేశాల్లో ట్రంప్ చెప్పాడు. అమెరికా విధించే పన్నులు ఎలా ఉండబోతున్నాయి? సామాన్యుల మీద ఎంత భారం పడుతుందన్నది ఇప్పుడు పెద్ద చర్చగా ఉంది. టాక్స్ ఫౌండేషన్ సంస్థ చెబుతున్నదానిని బట్టి కెనడా, మెక్సికోల మీద పన్ను కారణంగా అమెరికా జిడిపి 0.8 శాతం దిగజారుతుంది. 1.3 ఎగుమతులు, 2.8 శాతాల చొప్పున దిగుమతులు తగ్గుతాయి.

# గర్వించదగ్గ వాగ్గేయకారుడు శ్యామశాస్త్రి

సంగీత త్రిమూర్తులలో మూడవ వాడైన శ్యామశాస్త్రి (ఏప్రిల్ 26, 1763 – ఫిబ్రవరి 6, 1827) ప్రసిద్ధ కర్ణాటక సంగీత విద్వాంసులు. దాక్షిణాత్య కర్ణాటక సంగీత రత్న త్రయంలో వయసురీత్యా పెద్దవారు శ్యామశాస్త్రి (క్రీ. శ. 1763 – 1827). శ్యామ శాస్త్రి కన్నా త్యాగరాజు కొద్దిగా చిన్నవారు (క్రీ.శ.1767 –1847). వీరు ఇరువురి కన్నా చిన్నవారు ముత్తుస్వామి దీక్షితులు (క్రీ. శ. 1776–1835). శ్యామశాస్త్రి తండ్రి విశ్వనాథ శాస్త్రి. ప్రస్తుత ప్రకాశం జిల్లాలోని గిద్దలూరుకు సమీపంలోగల కంభం ప్రాంతీయు లు. మహమ్మదీయుల దండయాత్ర లకు బెదిరి వారి కుటుంబీకులు 17వ శతాబ్దంలో తమిళనాడుకు వలస వెళ్ళి అక్కడే స్థిరపడ్డారు. శ్యామశాస్త్రి అసలు పేరు వేంకట సుబ్రహ్మణ్యము. అయితే, చిన్న తనంలో ముద్దుపేరుగా శ్యామకృష్ణ గా పిలుస్తూ, ఆ పేరే చివరకు వ్యవ హారికంలో సార్ధకమైందని ఆయన శిష్యులు పేర్కొంటారు. పుత్రుడు కలుగునని" చెప్పినట్లే ఇతనితల్లి గర్భవతిఅయి క్రీ.శ1763లో చిత్ర భాను సంవత్సరంలో మేష రవి కృత్తికా నక్షత్రమునందు శ్రీనగరమ ను తిరువారూరిలో శ్యామశాస్త్రిలు జన్మించినట్లు పేర్కొంటారు. తండ్రి విశ్వనాథ శాస్త్రి సంస్కృత, తెలుగు భాషలలొ పండితుడు కావడంతో, శ్యామశాస్త్రి చిన్న తనంలో తండ్రి దగ్గరే సంస్కృతాంధ్ర భాషలు అభ్యసించాడు. సంగీతంలో తన మేనమామ దగ్గర స్వరపరి చయం కల్గినా, ఆ పిదప తంజా వూరులో 'సంగీత స్వామి' అనబడే ప్రముఖ తెలుగు సంగీత విద్వాంసు ని దగ్గర, తంజావూరులోని రాజాస్థానంలో సంగీత విద్వాంసు డైన శ్రీ పచ్చిమిరియము ఆది అప్పయ్య సహకారంతో సంగీత శాస్త్రాలలో మర్మములు ఎన్నో అధ్యయనం చేశాడు. శ్యామ శాస్త్రి రచించిన అనేక కీర్తనలు ఉల్లాసం కలిగించేవి, చక్కని లయ, తాళ ప్రదర్శనలకు అనుగుణంగా ఉండేవి. నాదోపాసన ద్వారా ఆత్మా నందం సాధించ వచ్చని ఆయన అభిప్రాయ పడేవారు. శ్యామశాస్త్రి తెలుగు, తమిళ, సంస్కృత భాషల లో అనేక కృతులు, కీర్తనలు రచించినా అధికభాగం తెలుగులోనే వ్రాశారు. అయితే, త్యాగరాజు తన కీర్తననలో భావ రాగలకు అధిక ప్రాధాన్యత ఇవ్వగా, శ్యామశాస్త్రి కీర్తనలలో క్లిష్టమైన 'తాళ' రచన చేసినట్లు సంగీతాభిమానులు అంటారు. శ్యామశాస్త్రి కీర్తనలలో క్లిష్టమైన రచనతోపాటు, ఆయనకు శిష్యులు అధిక



సంఖ్యలో లేక పోవడం వల్ల కూడా, ఈయన కీర్తనలు అధిక ప్రాచుర్యం పొంద లేదని వారు భావిస్తారు. శ్యామశాస్త్రి రచించిన "ప్రోవవ మ్మ" , "మాంజిరాగం" అలాగే 'కల్లడ '(కలగడ ), 'చింతామణి ' రాగాలు, "హిమాద్రిసుతే " అనే కీర్తన, ఒకే స్వరంతో సంస్కృతం,తెలుగు భాషలలొ వేరు వేరుగా రాసిన ఆయన కీర్తనలు సంగీత కళాకారు లందరికి సుపరిచతమే.. త్యాగరాజాదులచే కొనియాడ బడిన ఆయన లయ జ్ఞానము శ్లాఘనీయమైనది. ఆనంద భైరవి రాగమన్న ఆయనకు చాల యిష్ట మని చెప్తారు. ఆయన మదురైకు వెళ్లినపుడు మీనాక్షి దేవిని స్తుతిం చుచూ తొమ్మిది కృతులు ("నవరత్న మాలిక") గానం చేశాడు.శ్యామశాస్త్రి ప్రసిద్ధి చెందిన ఆనంద భైరవీ, ధన్యాసి, కల్గడ, కళ్యాణి, కాంభోజి, కాపి, చింతామణి వంటి రాగాల్లో కృతులు స్వర పరిచాడు. సంగీత పాఠాల్లో సరళీ స్వరాలు, జంట స్వరాలు, గీతాలు, స్వర జతులు, వర్ణాలు, కృతులు అనేవి ఒక పద్ధతిలో నేర్పుతారు. వీటిలో స్వరజతి రూపకర్త శ్యామశాస్త్రి. తోడి రాగంలో "రావే హిమగిరి కుమారి", భైరవి రాగంలో 'కామాక్షీ అనుదినము'వంటివి కొన్ని ప్రసిద్ధి జెందిన స్వరజతులు. ఈ స్వర జతులే కాకుండా విలోమ చాపు తాళాన్ని కూడా శ్యామశాస్త్రి బహుళ ప్రాచుర్యం లోకి తెచ్చాడు. సాధారణంగా చాపు తాళం గతి 3 ం 4 పద్ధతిలో ఉంటుంది. ఇలా కాకుండా 4 ం 3 రీతిలో తాళ గతిని మార్చి కొన్ని కీర్తనలు స్వర పరిచా డు. పూర్వి కళ్యాణి రాగంలో 'నిన్ను వినగ మరి', ఫరజ్ రాగంలో 'త్రిలోక మాత నన్ను' అనేవి ఈ విలోమ చాపు తాళంలో ప్రసిద్ది చెందిన కీర్తనలు. తంజావూరు జిల్లాలో తిరువా యూరులో ఉన్న కామాక్షి దేవాల య అర్చకత్వం చేసుకుంటూ, తన గాన కళా పాండిత్యంలో కామాక్షి అమ్మవారి సేవలో, ఆమె సన్ని ధానం లోనే ' శ్యామకృష్ణ' అనే ముద్రతో అనేక కీర్తనలు, కృతులు రచించాడయన. శ్యామశాస్త్రి ఇంటి ఇలవేల్పుగా కామాక్షిదేవిని కీర్తిస్తూ, తమ ఇంటి 'ఆడపడుచుగా' అమ్మవారిని భావిస్తూ – అపూర్వం, అనన్య సామాన్య కృతులెన్నింటినో శ్యామ శాస్త్రి రచించాడని ఆయన శిష్యులు, సంగీత కళారాధకులు పేర్కొంటారు. అందువల్లనే, శ్యామ శాస్త్రి తన కీర్తనలలో కొన్నింటిని "శ్యామకృష్ణ – సహోదరి" అని పేర్కొన్నట్లు వారు చెపుతారు. శ్యామశాస్త్రి కుమారుడు సుబ్బరాయ శాస్త్రి కూడా ప్రముఖ వాగ్గేయకారిడిగా ప్రసిద్ది చెందాడు. శ్రీ అలసూరు కృష్ణయ్య , శ్రీ తలగం బాడి పంచనాదయ్య తదితరులు శ్యామశాస్త్రి శిష్యులలో ప్రముఖులు.

# దేశ రక్షణ పరిశోధనలో ఆద్యుడు

సూరి భగవంతం (అక్టోబరు 14, 1909 – ఫిబ్రవరి 6, 1989) (వయసు 79) ప్రముఖ శాస్త్రవేత్త. దేశరక్షణకు సంబంధించిన పరిశోధనల్లో ఆద్యుడు. ఆయన కృష్ణా జిల్లా ఆగిరిపల్లి గ్రామంలో అక్టోబరు 14, 1909న జన్మించారు. ప్రాథమిక విద్యాభ్యాసం అనంతరం హైదరాబాదు నిజాం కళాశాలలో డిగ్రీ (బి.ఎస్సీ) చదువు పూర్తిచేసి, మద్రాసు యూనివర్సిటీ నుండి బి.ఎస్.సి (భౌతిక శాస్త్రము) డిగ్రీని ప్రథమ శ్రేణిలో ప్రథముడుగా అందు కున్నారు. ఈ సందర్భంగా అనేక పతకాలను అందుకున్న విద్యార్థిగా కలకత్తాలో సర్ సి.వి.రామన్ దగ్గర రీసెర్చ్ స్కాలర్ గా చేరారు. ఆయన తన మేథో సంపత్తితో, శాస్త్రీయ దృక్పథంతో, ఆలోచనా సరళితో, ప్రయోగ శీలతతో సి.వి.రామన్ అభిమానాన్ని చూరగొని ప్రియ శిష్యుడయ్యారు. అక్కడే మద్రాసు విశ్వ విద్యాలయం నుండి ఎం.ఎస్సీ. పట్టాను సంపాదించారు. ఆయన 1932లో ఆంధ్ర విశ్వ విద్యాలయంలో భౌతిక శాస్త్ర విభాగంలో అధ్యాపకుడుగా చేరారు. 1938లో ప్రొఫెసర్ గా పదోన్నతి పొందారు. బోధనా విధానంలో వీరిది చాలా సులభశైలి. స్పష్టమైన వ్యక్తీకరణ, విశేషమైన ఆలోచన, కచ్చితమైన అనువర్తన, సమగ్రమైన దృష్టి, అద్భుతమైన ప్రతిభ లన్నీ కలగలిపి అయన బోధనా విధానాన్ని ఇతర శాఖల అధ్యాపకులు కూడా నేర్చుకునే వారని చెబుతారు. తన 28 వ యేటనే యింతటి ఉన్నత పదవిని అదిష్టించటం విశేషం. దీనికి కొద్ది కాలం ముందే యూనివర్సిటీ ఆయనకు డి.ఎస్సి డిగ్రీ ప్రదానం చేసింది. ఈయన 1948 వరకు ఈ పదవిలోనే ఉన్నారు. భగవంతం 1941లో కళాశాల ప్రిన్సిపాల్ గా పదవీ బాధ్యతలు స్వీకరించారు. స్వాతంత్ర్యోద్యమ సమయంలో తన పరిపాలనా కౌశలం చూపి కళాశాలను విజయ వంతంగా నడిపారు. 1948–49 మధ్య లండన్ లోని భారత రాయబారి వి.కె. కృష్ణమీనన్ కార్యాలయంలో వైజ్ఞానిక సలహాదారుగా పని చేశారు. చాలా ఐరోపా దేశాల్లో పర్యటించి వివిధ విజ్ఞాన విషయాల మీద ప్రసంగాలు చేశారు. 1949లో స్వదేశం తిరిగి వచ్చి ఉస్మానియా విశ్వ విద్యాలయంలో భౌతిక శాఖాధిపతిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు.పరిశోధన వైపు దృష్టి కేంద్రికరించి 12 మంది డాక్టరేట్ లను తయారు చేశారు. తరువాత 1952లో విశ్వవిద్యాలయ ఉప కులపతిగా పదవిని చేపట్టారు. 1957లో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్‌డిఓ) సారథిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు ప్రొఫెసర్ సూరి భగవంతం బెంగళూరు లోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ డైరెక్టర్‌గా ఉన్నారు. అక్కడ పని చేస్తుండగా కృష్ణ మీనన్ ఒత్తిడి మీద 1961లో రక్షణ శాఖ పరిశోధనా సంస్థకు అధిపతిగాను, తనకు వైజ్ఞానిక సలహాదారుగా చేరారు. ఆ సమయంలో ప్రొఫెసర్ భగవంతం రక్షణ అవసరాలను తీర్చడానికి అనువర్తిత పరిశోధన, అభివృద్ధి దిశలో డీఆర్డీఓ ను నైపుణ్యంగా నడిపించారు. సుమారు ఎనిమిది సంవత్సరాలు డిఆర్‌డిఓ హెడ్‌గా పనిచేశారు. అక్టోబర్ 1969 లో తన పదవి నుండి పదవీ విరమణ చేసే సమయానికి, సంస్థ అనేక రంగాల్లో గణనీయమైన పురోగతి సాధించింది. 1962 చైనా–భారత్ యుద్ధం తర్వాత వై. బి. చవాన్ రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు ఆయన డిఫెన్స్ రిసెర్చ్ అండ్ డెవలప్ మెంట్ ఆర్గనైజేషన్ (డి.ఆర్.డి.ఒ.) అధిపతిగా చేరి ఎంతో ప్రగతి సాధించారు. భారత దేశమంతా ఇరవైకి పైగా ప్రయోగ శాలలను ప్రారంభించి యుద్ధ రంగానికి అవసరమైన క్షిపణులు, విమానాలు, ట్యాంకులు, రాడార్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు మొదలైన అనేక విషయాలలో విజయం సాధించారు.



1969లో పదవీ విరమణ చేశారు. ఆయన 300 పైగా పరిశోధన వ్యాసాలు ప్రచురించారు. ఇవి కాక గ్రూపు థియరీ, రామన్ ఎఫెక్ట్, క్రిస్టల్ సిమెట్రీ అండ్ ఫిజికల్ ప్రాపర్టీస్ అనే మూడు గ్రంథాలు రచించారు. 1961 జూలైలో కేంద్ర ప్రభుత్వ సర్వీస్ లో ప్రవేశించిన ప్రొఫెసర్ భగవంతం రక్షణ మంత్రికి సైంటిఫిక్ అడ్వయిజర్ గా నియమితు లైనప్పటికీ, డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డి.ఆర్.డి.ఓ) కు డైరక్టర్ జనరల్ గా కూడా వ్యవహరించారు. భూతలం మీద, సముద్ర జలాల మీద, గాలిలో దేశ పోరాట శక్తులను అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో బలోపేతం చేయటానికి డి.ఆర్.డి.ఓని ఒక సమర్ధవంతమైన పనిముట్టుగా రూపొందించారు. శక్తివం తమైన అయుధంగా మలిచారు. ఆర్.డి.ఓను పటిష్ఠ పర చడంలో ఈయన చేసిన కృషి అసమానం. ఆర్గనైజేషన్ బ్రహ్మాండమైన ఎదుగుదలను సాధించింది. అనేకానేక ల్యాబరేటరిలను, సుశిక్షితులను రూపొందించారు. రక్షణ శాఖ పరిశోధనలలో అనేక మంది శాస్త్రవేత్తలకు ప్రవేశం కల్పించి, వారి మేధస్సుకు పదును పెట్టారు.డి.ఆర్.డి.ఓకు నేతృత్వం వహించిన 9 సంవత్సరాల వ్యవధిలో మిస్సైల్స్, ఎయిర్ క్రాఫ్ట్, ఏరో ఇంజన్స్, కొంబాట్ వెహికల్స్ (ట్యాంకులు మొదలైనవి) ఎలక్ట్రానిక్ వార్ ఫేర్ సిస్టమ్స్, హై ఎక్స్‌ప్లోజివ్స్, అండర్ వాటర్ వెపన్స్ మొదలగు వాటిని అభివృద్ధి చేయటానికి ల్యాబరేటరీలను స్థాపించారు. ఆధునిక యుద్ధ తంత్ర సాంకేతిక నైపుణ్య రంగంలో ఉన్న ఉద్యోగులకు శిక్షణ ఇప్పించారు. వారికి అవసరమైన సౌకర్యాలను కల్పించారు. దేశ రక్షణ శాఖకు అద్వితీయమైన సేవలు అందిస్తూనే మరోపక్క అవాంఛనీయ పోకడలను గమనిస్తూనే ఉన్నారు. ఒకసారి నోబెల్ బహుమతి గ్రహీత, భారత మిత్రుడు ప్రొఫెసర్ పి.ఎం.ఎస్.బ్లాకెట్ ప్రధాని నెహ్రూకు ఒక సలహాయిచ్చారు. దేశ రక్షణశాఖ అభివృద్ధి చెందడానికి దేశీయ ఉత్పత్తుల రూపకల్పనను మినహాయించి ప్రత్యామ్నాయంగా దిగుమతులు చేసుకోవలసినదని, రాడార్స్, మిస్సైల్స్, యుద్ధ ట్యాంకుల కోసం దిగుమతుల మీద ఆధారపడటం ఉత్తమమని సలహాయిచ్చారు. ఈ సలహాను పూర్తిగా నిర్లక్ష్య పరిచేలా చేసిన ప్రొఫెసర్ భగవంతం మన దేశం సర్వదా కృతజ్ఞతగా ఉండాలి. కేంద్ర రక్షణ మంత్రిత్వ శాఖకు శాస్త్ర సలహాదారునిగా విశేష కృషి చేసి, జాతీయ భావాలకు పరిపుష్టి కల్పించి అఖండ పేరు ప్రఖ్యాతులు సంపాదించారు. భౌతిక శాస్త్ర రంగంలో మూడు ప్రామాణిక గ్రంథాలను, అనేక పరిశోధనా పత్రాలను వెలువరించారు. రామన్ ఎఫెక్ట్ అంశం మీద వివిధ కోణాలలో అధ్యయనం చేశారు. పునః పరిశోధనలు జరిపారు. "మాలిక్యులర్ లాటిస్ వైబ్రేషన్" అంశం మీద గ్రూప్ థియరిటికల్ అప్లికేషన్స్, వాయువుల గూర్చి రామన్ ఎఫెక్ట్ కు సంబంధించిన పరిశోధనలు మీద సునిశిత కృషి జరిపారు. ఇండియన్ నేషనల్ సైన్స్ అకాడమీ, ఇండియన్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ లలో ఫెలోషిప్ మీద పరిశోధనలు నిర్వహించారు. ఇండియన్ సైన్స్ కాంగ్రెస్ అసోషియేషన్ వారి భౌతిక శాస్త్ర విభాగానికి అధ్యక్షులుగా (1946) వ్యవహరించారు. "1961 లో క్రిస్టల్ సిమెట్రీ అండ్ ఫిజికల్ ప్రాపర్టీస్" అనే బృహత్తర గ్రంథ రచన చేసి అంతర్జాతీయ ఖ్యాతిని పొందారు. కమిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఫర్ ద డెవలపింగ్ కంట్రీస్ అధ్యక్షులుగా సి.వి.రామన్ పరిశోధించిన రామన్ ఎఫెక్టు అంశం మీద ప్రామాణిక పరిశోధనలు చేసిన అద్వితీయ శాస్త్రవేత్తగా కీర్తి గడించారు. రామన్ ఎఫెక్ట్, క్రిష్టల్ స్ట్రక్చర్ మొదలగు అంశాల మీద అవిశ్రాంత పరిశోధనలు జరిపి గ్రంథ రచనలు చేశారు. ఆయన 300 పైగా పరిశోధనా పత్రాలను వెలువరించారు. గ్రూప్ థీరీ, రామన్ ఎఫెక్టు అనే రెండు ఉత్తమ గ్రంథాలను కూడా చేశారు.

# ఆర్థిక సహాయం కోసం వృద్ధ దంపతులు ఎదురుచూపులు

### చేతి కందిన కొడుకు మరణించడంతో.. ఆర్థిక సహాయం కోసం రోదిస్తున్న వృద్ధ దంపతులు

**అగ్నిధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 5**

మంచిర్యాల జిల్లా: రామకృష్ణాపూర్ పట్టణం సింగరేణి ఏరియా హాస్పిటల్ దగ్గర నివాసం ఏర్పరచుకొని, దీనమైన పరిస్థితిలో ఉన్నటువంటి, అటుకపురం రాజం వయస్సు 60, భార్య రాజేశ్వరి వయస్సు 53, కొడుకు రాజశేఖర్ వయస్సు 25, కాగా.. అటుకాపురం రాజం, కూలి పని చేసి భార్య, కొడుకుని చూసుకుంటూ కాలం గడిపేవాడు. అనుకోని ప్రమాదం జరగడం వలన రాజం కు వైద్యులు ఒక చేయి తొలగించడం జరిగింది. అప్పటినుండి కొడుకు కూలి పనికి వెళ్లి కుటుంబాన్ని



పోషించేవాడు. కాలం కాటేయడంతో కొడుకు కూడా.. ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. కొడుకు మరణ వార్తతో శోక సముద్రంలో మునిగిపోయినటువంటి, వృద్ధ దంపతులు ఆ బాధ నుండి కోలుకొని బ్రతుకు దెరువు నిమిత్తం రోడ్డు ప్రక్కన ఒక చిన్న కూరగాయల షాపు ఏర్పరచుకొని వచ్చిన డబ్బులతో వికలాంగుడైన భర్తను భార్య పోషిస్తూ.. జీవనం కొనసాగించేవారు. కష్టాల కడలిలో కొనసాగుతున్న వారి జీవితాలలో ఒకరోజు ఊహించని మలుపు తిరిగింది. కూరగాయలు అమ్మి కుటుంబాన్ని పోషించుకుంటున్న రాజేశ్వరికి గత సంవత్సరం పక్షవాతం రావడంతో ఆర్థికంగా.. ఆరోగ్యపరంగా ఇబ్బందులు పడుతూ, కనీసం ఆదుకునే నాధుడు లేక రోజుకు ఒక పూట తినే స్థితిలో లేక నరకయాతన అనుభవిస్తున్నారు. దయతో రాజకీయ నాయకులు కానీ, ప్రభుత్వ అధికారులు కానీ, స్వచ్ఛంద సంస్థల వారు కానీ, వారికి చేయూత నివ్వాలని ఆదుకోవాలని వృద్ధ దంపతులు ఎదురుచూస్తున్నారు. ఫోన్ పే నెంబర్.9393941940.

# కే. కే. ఓ.సి.పి గనిని జి.ఎం.సేఫ్టీ కార్పొరేట్ సందర్శించిన సి హెచ్. శ్రీనివాస్

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 5. :** మందమర్రి ఏరియ కే.కే.ఓ.సి.పి గనిని జి.ఎం సేఫ్టీ కార్పొరేట్ ,సి.హెచ్ శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి.దేవేందర్ మొక్కను అందజేసి, శాలువాతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరు రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని, నా రక్షణ నాదే బాధ్యత నుండి, నా రక్షణ నా కుటుంబ బాధ్యతగా.. మనకు మనమే స్వతహాగా రక్షణ పొందాలని వారు అన్నారు. పని స్థలాలలో తొందరపాటుతనం చిన్న నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతాయన్నారు. పని స్థలాలను నిశితంగా పరిశీలించిన అనంతరమే, విధులు నిర్వహించడం మంచిది అన్నారు.



సూపర్వైజర్లు ముందుగా పక్కాగా పని స్థలాలను పర్యవేక్షించాలన్నారు.ప్రతి ఒక్కరు సంస్థ తమదనే భావనతో పని చేస్తే ప్రగతి ఫలాలు విరబూస్తాయని చెప్పారు.అదేవిధంగా సంస్థ నిర్దేశించిన ఉత్పత్తి ఉత్పాదకత లక్ష్యాలను ప్రతి ఒక్కరూ చేరుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో.. బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జి.ఎం రఘుకుమార్, కేకే ఓసిపి ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎం.మల్లయ్య, ఏ.ఎస్.ఓ ఎం.రవీందర్, ఇంచార్జ్ కే.కే ఓ.సి.పి ప్రాజెక్ట్ ఇంజనీర్ సురేష్, ఇన్చార్జి మేనేజర్ శ్రీధర్ గౌడ్, సేఫ్టీ ఆఫీసర్ కుష్వా, పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ ఆకస్మిక తనిఖీ

**అగ్ని ధార న్యూస్. మందమర్రి మండలం ఫిబ్రవరి 5.:** షాహిద్ మసూద్, ప్రాంతీయ సంచాలకులు పురపాలక పరిపాలన శాఖ వరంగల్, మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని, చెతలపూర్ లో గల డంపింగ్ యార్డ్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. డంపింగ్ యార్డ్ లో గల బయో మైనింగ్ సైట్ ను పరిశీలించి, చాలా బాగా చేశారని సంతృప్తి చెందారు. అనంతరం డంపింగ్ యార్డ్ ప్రాంగణంలో మొక్కలు నాటడం జరిగింది. వారి వెంట సూపరింటెండెంట్ ఇంజనీర్, ప్రజారోగ్య శాఖ సర్కిల్, వరంగల్ శ్రీ శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పబ్లిక్ హెల్త్ డివిజన్, అదిలాబాద్, గంగాధర్ రావడం జరిగింది. బయోమైనింగ్ కు సంబంధించిన ఏజన్సీ వారు కూడా రావడం జరిగింది.ఈ కార్యక్రమంలో.. మున్సిపల్ కమిషనర్ టి.రాజలింగు, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం. సుమతి, సానిటరీ ఇన్స్పెక్టర్ వి. శ్యాంసుందర్, రెవెన్యూ ఆఫీసర్ పి. కృష్ణ ప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ బంగారి శ్రీనివాస్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. గోపికృష్ణ, మున్సిపల్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# జీవిత చిత్రీకరణ ఉన్నదే అసలైన సాహిత్యం.

### -పుస్తకాల విష్కరణలో పలువురు వక్తలు

**అగ్నిధార న్యూస్ ,(రామగుండం):** వాస్తవ జీవిత చిత్రీకరణ ఉన్నదే అసలైన సాహిత్యమని,అది ప్రజలను ఆలోచంపచేసి మార్పును వేగవంతం చేయగలదని మంగళవారం రాత్రి గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో అరసం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ అధ్యక్షతన జరిగిన బుద్ధుడి నుండి గద్దర్ వరకు,అస్పృశ్య యోధుడు పుస్తకావిష్కరణ ల సభలో పలువురు వక్తలు అన్నారు.అభ్యుదయ రచయితల సంఘం,బివివి ట్రస్టు సంయుక్త ఆధవర్యంలో జరిగిన ఈ సభలో ప్రముఖ రచయిత కాలువ మల్లయ్య బిక్ష్మయ్య అస్పృశ్యత జీవితంపై రాసిన అస్పృశ్య యోధుడు పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ఆవిష్కరించగా,బొజ్జ బిక్షమయ్య లాల్ నీల్ ఐక్యతను కోరుతూ తన టీవీ ఇంటర్వ్యూల ద్వారా పులవురి తో చేసిన అంశాలతో ప్రచురించిన బుద్ధుడు నుండి గద్దర్ వరకు అనే పుస్తకాన్ని రాష్ట్ర కనీస వేతన కమిటి చైర్మన్ జనక్ ప్రసాద్ ఆవిష్కరించగా మొదటి పుస్తకాన్ని జర్నలిస్టు ఎం రాంమూర్తి,రెండవ పుస్తకాన్ని అరసం రాష్ట్ర అధ్యక్షులు పల్లేరు వీరస్వామి సమీక్షించారు.ఈసమావేశంలో రచయితలతో పాటు అరసం రాష్ట్ర కార్యదర్శి ఏలేశ్వరం వెంకటేశ్,ప్రజానాట్యమండలి నాయకులు కె.స్వామి,బివివి నిర్వాహకులు వై.యాకయ్య,బొజ్జ రవికుమార్ లు,మిరయాల రాజిరెడ్డి,మాదన కుమారస్వామి,ఐ కృష్ణ,జగదీశ్,సంకె రవి తదితరులు మాట్లాడారు.అస్పృశ్యత పై కె.స్వామి,కాసర్ల మల్లేశ్ లు పాడిన పాటలు అందరిని ఆలోచింప చేశాయి.

# పెంచికల్ పేట్ లో.. చెక్ డ్యాముల నిర్మాణల కోసం సర్వే..!

### సింగరేణి అధికారుల సూచనతో ఇరిగేషన్ అధికారుల సర్వే

### వాగులపై చెక్ డ్యామ్ నిర్మాణల ప్రతిపాధిత స్థలాల గుర్తింపు

### అంచనా వ్యయాల రూపాకల్పన

### త్వరలోనే సింగరేణి యాజమాన్యం కు ఇరిగేషన్ అధికారుల నివేదిక

**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్ :** మండలంలోని పెంచికల్ పేట్ గ్రామంలో గల రెండు వాగులపై నాలుగు చెక్ డ్యాముల నిర్మాణాలకు సంబందించి ఇరిగేషన్ అధికారులు బుధవారం సర్వే నిర్వహించారు. ఇటీవల సింగరేణి ఆర్. జీ -2 జీ. ఎం బండి వెంకటయ్యకు సింగరేణి ప్రభావిత గ్రామమైన పెంచికల్ పేట్ వాగుల పై చెక్ డ్యాములు నిర్మించి రైతులకు సాగునీటి ఇక్కట్లు దూరం చేయాలని పల్లె నారాయణ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ నేపథ్యంలో సానుకూలంగా స్పందించి చెక్ డ్యాముల నిర్మాణాలపై సర్వే నిర్వహించి నివేదిక అందజేయాలని ఇరిగేషన్ అధికారులకు సూచించారు. ఈ క్రమంలోనే ఇరిగేషన్ అధికారులు పెంచికల్ పేట్ లో గల యాపల వాగు పై రెండు చోట్ల, మద్దుల వాగుపై మరో రెండు చోట్ల చెక్ డ్యాముల నిర్మాణాలకు సంబంధించిన ప్రతిపాధిత స్థలాలను గుర్తించారు. అలాగే వీటి నిర్మాణాలకు సంబందించిన అంచనా వ్యయాలను రూపొందించే సర్వే ప్రక్రియ నిర్వహిస్తున్నారు. ఇరిగేషన్ అధికారులు నివేదికను సింగరేణి అధికారులకు సమర్పించనున్నారు. ఆ తదుపరి నిధులు మంజూరు కోసం సింగరేణి ఆర్. జీ -2 యాజమాన్యం సింగరేణి సంస్థ యాజమాన్యానికి నీవేదిక సమర్పించనుంది. సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామంతో పాటు పునరావాస కాలానీల ఏర్పాటుయైన గ్రామంగా గుర్తింపు కల్గివుంది. ఈ పరిణామల నేపథ్యంలో నూటికి నూరు శాతం సింగరేణి సంస్థ పెంచికల్ పేట్ గ్రామంలో గల వాగులపై చెక్ డ్యాముల నిర్మాణాలకు నిధులు మంజూరు చేసే అవకాశాలు కలవు. సింగరేణి ప్రభావిత గ్రామ రైతులకు సాగు నీటి కష్టాలు తొలిగించే విధంగా కృషి చేస్తున్న సింగరేణి యాజమాన్యానికి ఆ గ్రామ రైతుల పక్షాన వాగులపై చెక్ ద్యాముల నిర్మాణం చేపట్టాలని వినతి పత్రం అందజేసిన పల్లె నారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సర్వే కార్యక్రమంలో ఇరిగేషన్ ఏ. ఈ జక్కా ప్రవీణ్ కుమార్, వర్క్ ఇన్ స్పెక్టర్ చిప్ప సదానందం, లష్కర్లు నారాయణ, రాజేందర్, రైతులు పల్లె నారాయణ, సిరివెన రాజు, డబ్బేట లింగయ్య, కొలిపాక పోచాలు, నూనే నర్సింగంలతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి డిక్లరేషన్ కు పంగనామాలు పెట్టిన కాంగ్రెస్

### చట్ట బద్దత కల్పించకుండా బి.సిలను మోసం చేసిన కాంగ్రెస్

### పట్టణ బి ఆర్ ఎస్ అధ్యక్షుడు పలుసరమేష్ గౌడ్, నందిమల్లఅశోక్

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:**

కాంగ్రెస్ పార్టీ జనాభాలో 50శాతం పైగా ఉన్న బి.సి లకు అంతే శాతం సీట్లు కేటాయిస్తామని చెప్పి 14నెలలుగా ఊరించి ఇప్పుడు ఆదరాబాదరాగా సర్వే నిర్వహించి 42శాతంగా తేల్చడాని బి.సి బిడ్డలను మరోసారి మోసం చేయడానికే అని పట్టణ అధ్యక్షులు రమేష్ గౌడ్,జిల్లా బి.ఆర్.ఎస్ మీడియా కన్వీనర్ నందిమల్ల అశోక్ లు ఆరోపించారు. కె.సి.ఆర్ నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే ప్రకారం 1.85 కోట్లు ఉన్న రాష్ట్ర జనాభా ఇప్పుడు 1.64 కోట్లకుతిరోగమనదిశలో ఉండడమంటే ఇది కాంగ్రెస్ కుట్రే అని తేల్చారు.కేవలం స్థానిక సంస్థల ఎన్నికల్లో బి.సిల ఓట్లు కొల్లగొట్టడానికి బి.సి ల పట్ల ప్రేమ ఒలకబోస్తూ అసెంబ్లీలో చట్ట బద్ధత కల్పించకుండా కేంద్రం మీదికి నెపం నెట్టి కాంగ్రెస్ చేతులు దులుపుకున్నారు అని అశోక్ దుయ్యబట్టారు. కేవలం 96శాతం సర్వే జరిగింది అని చెబుతున్న ప్రభుత్వం నిజాలను దాచిపెట్టి సభను తప్పుదోవ పట్టించిందని పట్టణ ప్రాంతాలలో కేవలం 35శాతం మాత్రమే ప్రజలు వివరాలు నమోదు చేసుకున్నారని 4శాతం మంది తమ వివరాలు నమోదు చేసుకోలేదని ఇన్ని తప్పు తడకలు పెట్టుకొని ఏట్లా బి.సి ల జనాభా శాతం 42 శాతం అని తెలుస్తారని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ ప్రకారం బి.సి.జనాభా లెక్క తేల్చి చట్టబద్ధత కలిపించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని పి.రమేష్ గౌడ్ ,నందిమల్ల.అశోక్ డిమాండ్ చేశారు.ప్రభుత్వ లెక్కల ప్రకారం 20శాతం మిగిలిపోయిన బి.సి.జనాభా లెక్కించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశములో మాజీ కౌన్సిలర్ కంచె.రవి,గౌడ్ నాయక్,స్టార్.రహీమ్,చిట్యాల.రాము,తోట.శ్రీను,వజ్రాల.రమేష్ తదితరులు ఉన్నారు.

# ఈవీఎం గోదాం పటిష్టమైన భద్రత మధ్య ఉంది

### మండలానికి ఒక ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మించాలి

### జిల్లా కలెక్టర్ శ్రీ ఆదర్ష్ సురభి

**అగ్ని ధారా న్యూస్ వనపర్తి జిల్లా :** జిల్లాలోని ఈవీఎంల గోదాము పటిష్టమైన భద్రత నడుము ఉందని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు.బుధవారం కలెక్టర్ ఈ.వి.యం గోదాము నెలవారీ తనిఖీలో భాగంగా అదనపు కలెక్టర్ రెవెన్యూ జి. వెంకటేశ్వర్లు తో కలిసి పరిశీలించారు. జిల్లా కేంద్రలోని ఈవీఎంల గోదాము పోలీసుల పర్యవేక్షణలో నిరంతర నిఘా లో ఉందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గోదాం దగ్గర నిత్యం విధులు నిర్వహిస్తున్న పోలీసుల వివరాలు అడిగి రిజిస్టరు ను పరిశీలించారు. గోదాము వద్ద సీసీ కెమెరాలతో పర్యవేక్షణ గురించి సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.

నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ ఇల్లు పరిశీలనరాష్ట్ర ప్రభుత్వం ప్రతి మండలానికి ఒక మోడల్ ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం చేయాలని సూచించిన నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయ ఆవరణలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ మోడల్ హౌస్ ను ఎంత విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు? అని ప్రశ్నించగా.. హౌసింగ్ డిఈ బదులిస్తూ 23౹20 విస్తీర్ణంలో, రూ. 5 లక్షల వ్యయంతో, సింగిల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మిస్తున్నట్లు చెప్పారు. కాగా మోడల్ హౌస్ నిర్మాణంలో నాణ్యత ప్రమాణాల విషయంపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. జెడ్పి సీఈవో యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జడ్పీ డిప్యూటీ సీఈఓ రామమహేశ్వర్,హౌసింగ్ డిఇ విటోబా, తహసిల్దార్ రమేష్ రెడ్డి, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు వరం

### రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి

అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) : తెలంగాణ రాష్ట్రంలో దేశంలో ఎక్కడా లేని విధంగా పేద మధ్య తరగతి కుటుంబాల ఆరోగ్య రక్షణ కోసం సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతోగానో తోడ్పాటునందిస్తుందని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నేడు మాడ్గుల మండలం అందుగుల గ్రామానికి చెందిన లక్ష్మణ్ కి ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి సహకారం తో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన సి ఎం ఆర్ ఎఫ్ 31,500 రూపాయల చెక్కును హైదరాబాదులోని నివాసంలో ఈ బాధితునికి అందజేయడం జరిగింది.ఈసందర్భంగా ఆయన కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపిటిసి నిరంజన్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సూరమళ్ళ సుభాష్ బి ఆర్ ఎస్ నాయకులు అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబానికి అండగా ఉంటా

### చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలంలోని కుర్మిద్ద తండా లో నిరుపేద గిరిజన కుటుంబానికి చెందిన ముదురెచ్చ కిషన్ నాయక్ క్యాన్సర్ తో బాధపడుతూ మరణించడం జరిగింది.మృతుడు కిషన్ నాయక్ గురించి దారమోని గణేష్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహకారంతో కిషన్ నాయక్ భార్య శివలీల కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో, ఉప్పల వెంకటేష్ సైన్యం తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు దారమోని గణేష్, బిఆర్ఎస్ పార్టీ మాజీ ఉప్ప సర్పంచ్ శ్రీను నాయక్ ,గ్రామ కమిటి అధ్యక్షుడు హనుమంత్ నాయక్, గౌర్య నాయక్, పెద్ద బీము, సక్రూ,ప్రశాంత, గోపీ , పరమేష్ , లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలే వివేకవంతులనుచేస్తాయి

### వనపర్తి జిల్లా విద్యాధికారి అబ్దుల్ గని

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** విజ్ఞాన శాస్త్ర ప్రదర్శనలు విద్యార్థులను వివేకవంతులుగా మారుస్తాయని, వారిలో ఉన్న సృజనాత్మక శక్తిని బయటకు తీసేకేంద్రాలని జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని అన్నారు.వనపర్తి జిల్లా కేంద్రంలోని మదర్స్ ల్యాప్ హై స్కూల్ లో మూడు రోజుల పాటు జరిగిన సైన్స్ ఫేర్ వేడుకలు బుధవారం ఘనంగా ముగిశాయి.ఈమూడు రోజుల పాటు ఎంతోమంది విద్యావేత్తలు,రాజకీయ నాయకులు, ప్రముఖులు సైన్స్ ఫేర్ కు హాజరై విద్యార్థులను అభినందించి ప్రశంసల వర్షం కురిపించారు.చివరి రోజు వనపర్తి జిల్లా విద్యాశాఖ అధికారి అబ్దుల్ గని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థుల ప్రయోగాలను వీక్షించారు.విద్యార్థుల మెడికల్ క్యాంపును సందర్శించి విద్యార్థులందరినిఅభినందించారు.అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా డీ.ఈ.వో మాట్లాడుతూ ఎంతో మంది శాస్త్రవేత్తల కృషి వల్లే ఈరోజు మనం విద్యా, వైద్యరంగం, శాస్త్ర సాంకేతిక రంగాలలో అభివృద్ధిని సాధిస్తున్నామని శాస్త్రవేత్తల కృషిని ఆయన ప్రశంసించారు. ఈకార్యక్రమంలో ప్రిన్సిపల్ అబ్దుల్ ముబిన్, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# తాజా మాజీ లకు ఘన సన్మానం

### ఆత్మీయ సత్కార సభకు హాజరైన మాజీ మంత్రి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** బుధవారము వనపర్తి మున్సిపల్ కౌన్సిల్ 2020 -25 సభ్యులకు వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు అందరికీ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి శాలువాలతో ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనపర్తి మున్సిపాలిటీలో గత ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి కి స్థానిక కౌన్సిలర్లు అందరూ కష్టపడి పని చేయడం ఎంతో ఆనందంగా ఉందని వచ్చే ఎన్నికల్లో కూడా బి ఆర్ ఎస్ శ్రేణులు విజయం సాధించి పట్టణ అభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని ఆయన అన్నారు.

# భయపెట్టిస్తున్న బంగారం ధరలు

### పాతతూకం లక్ష రూపాయలకు చేరిన బంగారం ధర,

### గోపీనాథ్ జువెలరీ వ్యాపారి

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా జిల్లా :**బంగారం ధరలు గతం వారం రోజులుగా భారీగా పెరుగుతు వ్యాపారస్తులను కొనుగోలుదారులను భయపెట్టిస్తున్నాయని కొండు గోపీనాథ్ అన్నారు ప్రస్తుతం బంగారం ధర ఆల్ టైం గరిష్ట స్థాయికి చేరుకున్నాయి10 గ్రాములు 87500కెనడా, చైనా మెక్సికోలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు ద్రవ్యోల్బణానికి ఆజ్యం పోస్తాయని,ఆర్థిక వృద్ధికి ఆటంకం కలిగిస్తాయని పెట్టుబడిదారులు ఆందోళన చెందడంతో పెట్టుబడిని బంగారం మీదకు మళ్లిస్తున్నందున పరుగులు పెట్టిన బంగారం ధర ఇప్పుడే పెళ్లిళ్ల సీసన్ స్టార్ట్ అయినందునసామాన్యులు కొనలేని పరిస్థితిలోకి వెళ్లిన బంగారం ధర, సంక్రాంతి పండుగ తర్వాత పెళ్లిళ్ల కు కొద్దిపాటి అడ్వాన్సులతో ఆర్డర్లు తీసుకున్న బంగారం వ్యాపారస్తుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. సంక్రాంతికి 80,000 ఉన్న బంగారం ధరనేడు 87,500 కు చేరింది.ఇంకా ఈ ధరలు ఎంత దూరం వెళ్తాయోనని కొనుగోలుదారులు వ్యాపారస్తులు ఆభరణాల తయారీదారులు భయపడుతున్నారాని స్ గోపినాథ్ జువెల్లర్ స్వర్ణ శిల్పి అన్నారు.

# అభ్యసన సామర్థ్యాలను పరిశీలన

### వనపర్తి జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్ యుగంధర్.

**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా :** పెబ్బేర్ మండలం కంచిరావుపల్లి ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాశాఖ కమ్యూనిటీ మొబిలైజేషన్ కోఆర్డినేటర్ యుగంధర్ మరియు మండల విద్యాశాఖ అధికారి జయరాములు సందర్శించారు. పాఠశాలలోని 3వ, 4వ తరగతి మరియు 5వ తరగతి విద్యార్థుల కనీస అభ్యసన సామర్థ్యాలను తెలుగు మరియు గణితంలో పరిశీలించారు. లైబ్రరీ పీరియడ్ ను కచ్చితంగా అమలు చేయాలన్నారు. ఉపాధ్యాయులు ఎఫ్ ఎల్ ఎన్ ప్రకారం బోధన చేయాలని, వర్క్ బుక్స్ ను ఎప్పటికప్పుడు పరిశీలించి విద్యార్థులకు తగిన సూచనలు చేయాలన్నారు. జాలి ఫోనిక్స్ కార్డ్స్ ఉపయోగించి ఇంగ్లీష్ ప్రొనౌన్సియేషన్ నేర్పించాలన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# స్వామి వారి కృపా అందరి పై ఉండాలి

### మాజీ ఎంపీపీ సి ఎల్ శ్రీనివాస్ యాదవ్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహి%శీ%చడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,స్వామి వారి ఆశీర్వాదం ప్రతి ఒక్కరి పై ఉండాలని ఆయన అన్నారు.అనంతరం ఆలయ కమిటీ నిర్వాహకులు ఘనంగ సన్మానం చేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో, కట్టు మల్ల మధు ,తుమ్మ నరసింహ, అశ్వ బాలరాజ్ ,మొగిళ్ళ నరసింహ, కటికల మధు,జూలపల్లి యాదయ్య ,తుమ్మ నరసింహ, రాగాయపల్లి శీను, బ్యాగరీ యాదయ్య ,బ్యాగరి శీను సంఘీ చెన్నయ్య,, వడ్డేమోని నరసింహ, డ్రైవర్ శీను తదితరులు పాల్గొన్నారు.

# మృతుడు కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

### చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** వెల్దండ మండలం లోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కలే మల్లయ్య అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది.ఈవిషయం

సిద్ధగొని రమేష్ గౌడ్ ద్వారా తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ కుటుమానికి సానుభూతి తెలుపుతూ మృతుని కుటుంబానికి 3000 ల రూపాయలు ఆర్థిక సహాయ%శీ% అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో,మాజీ ఉప సర్పంచ్ కొప్పు కృష్ణయ్య,బిఆర్ఎస్ నాయకులు సిద్ధగొని రమేష్ గౌడ్ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.విద్యా శాఖను గాలికొదిలేసిన జిల్లా విద్యాధికారిఅగ్ని ధార న్యూస్ (నాగర్ కర్నూల్ జిల్లా) నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖలో జరుగుతున్న అవకతవకల గురించి పట్టించుకోని జిల్లా విద్యాధికారి రమేష్ కుమార్,నూతనంగా నాగర్ కర్నూల్ జిల్లా విద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుండి ,జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జరుగుతున్న కార్యకలాపాల గురించి జిల్లా విద్యాధికారి పట్టించుకోక పోవడం వల్ల సాధారణ ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.ఈ మధ్యనే జరిగిన స్పౌజ్ బదిలీలలో జిల్లా కార్యాలయ సిబ్బంది నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించి తమకు కావాల్సిన వారికి హెచ్.ఆర్. ఎ అధికంగా లభించే పాఠశాలలలో పోస్టింగ్ ఇచ్చారు.న్యాయంగా అన్ని రకాల అర్హతలు కలిగిన ఉపాధ్యాయుల లిస్ట్ లో అలసత్వం ప్రదర్శించి వారి వివరాలు సమయానికి రాష్ట్ర విద్యా శాఖకు పంపక పోవడం వలన కొంత మంది ఉపాధ్యాయులు బదిలీ పొందలేక పోయారు.వారికి జరిగిన అన్యాయం గురించి జిల్లా విద్యా శాఖ అధికారికి పలు దఫాలు విన్నవించుకున్నప్పటికి జిల్లా విద్యాధికారి పట్టించుకోలేదు సదరు బాదితులు వారి సమస్యను ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ కు నివేధించుకున్నారు అయినప్పటికీ ఇప్పటికీ బాధితులకు న్యాయం జరగలేదు అని బాదితులు వాపోతున్నారు.

# మైనర్లు పాఠశాలలోకి వాహనాలు తీసుకు రావద్దు

### కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామివివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు సందర్భంగా పట్టణంలోని పలు పాఠశాలలో విద్యార్థులకు మైనార్లు వాహనాలు పాఠశాలలోకి తీసుకెళ్లొద్దు ప్రమాదలకు బాద్యులు కావొద్దు అని ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమలు నిర్వహించడం జరిగింది.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున మాట్లాడుతూ, పట్టణంలోని పలు పాఠశాలలో 8,9,10 వ తరగతి విద్యార్థులు సైకిల్లకు బదులుగా ద్విచక్ర వాహనాలు పాఠశాలలకు తీసుకెళ్లి మైనార్లుగా అతివేగంగా ప్రయాణాలు చేసి ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది అని వీటి పైన అవగాహన సదస్సు అని తెలిపారు.అలాగే తల్లిదండ్రులు దయచేసి పిల్లలకు వాహనను ఇచ్చి పాఠశాలలకు పంపరాదు అని సూచించారు. అనంతరం కల్వకుర్తి పోలీస్ స్టేషన్ లో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సేవా బృందం సభ్యులు లక్ష్మి నరసింహ, అజయ్,ప్రవీణ్, సాయి,సేవా బృందం గౌరవ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, రవిగౌడ్,విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి అండగా ఉంటా

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి,కాసు శ్రీనివాస్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెంకట్రావు పేట గ్రామంలో ,డప్పు పెద్దయ్య అనారోగ్యంతో బాధపడుతూ, మరణించడం జరిగింది. ఇట్టి విషయం స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి, వెంటనే స్పందించి మృతుని కుటుంబానికి అండగా ఉంటామని సానుభూతి తెలుపుతూ స్థానిక నాయకుల ద్వారా 7,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో, మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘు రాములు, నాయకులు సురేందర్, రవి, శంకర్, వెంకట్ రెడ్డి, శ్రీనివాసులు, మహేష్, విష్ణు, జంగయ్య, శంకరయ్య, కిరణ్, రాములు, యాదయ్య, కృష్ణయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో స్టూడియో ప్రారంబించిన మాజీ ఎంపీపీ శ్రీనివాస్ యాదవ్

### యువత స్వశక్తితో ఎదగాలి, సాయికి అభినందన

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు వద్దె సాయి కుమార్ వెల్జల్ గ్రామంలో నూతన ఎం,ఎస్, డిజిటల్ ఫోటో స్టూడియో ప్రారంభోత్సవం సందర్భంగా మాజీ ఎం.పీ.పీ సీ.ఎల్. శ్రీనివాస్ యాదవ్, గ్రామస్తుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి సాయి కి అభినందనలు తెలిపారు.అనంతరం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ, యువకులు చెడు వ్యసనాలకు లోనవ్వకుండా ఉద్యోగం రాలేదని బాధపడకుండా స్వశక్తితో వ్యాపారం చేయడం వల్ల జీవితంలో ముందుకు వెళ్ళడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యుడు ముజుబర్ రహమాన్, ఈనాడు రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, బాల కుమార్ గౌడ్, శేఖర్ రెడ్డి,ఆరిఫ్, శ్రీరామ్, ఆంజనేయులు, నాగరాజు, అబ్బాస్,శేఖర్ యాదవ్, రాఘవేందర్,రాము,విష్ణు, లక్ష్మణ్,శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకర్గ నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాల కల్పనే లక్ష్యం

### టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** హైదరాబాదులోని తెలంగాణ రాష్ట్ర టాస్క్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నిరుద్యోగ యువత ఉద్యోగ కల్పనకై టాస్క్ సి ఓ ఓ సు%శీ%కి రెడ్డి రాఘవేందర్ రెడ్డి నిరుద్యోగులతో సమావేశం నిర్వహించడం జరిగింది. త్వరలో నియోజక వర్గ వ్యాప్తంగా జాబ్ రిక్రూట్మెంట్ డ్రైవ్ దాదాపు 3000 మంది వరకు నిరుద్యోగ మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పనను కృషి చేస్తున్నాం అన్నారు ప్రముఖ పక్సు కను కంపెనీ వారు నిర్వహిస్తున్న జాబ్ రిక్రూట్మెంట్ ప్రక్రియలో భాగంగాటాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి విజ్ఞప్తి మేరకు మాసబ్ ట్యాంక్ లోని టాస్క్ కార్యాలయంలో నిర్వహించిన ఇంటర్వ్యూవ్ ప్రక్రియల లో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గం వెల్దండ మండలం చౌదర్ పల్లి నుండి పాల్గొన్న 16 మంది మహిళలు విజయవంతంగా ఇంటర్వ్యూస్ ప్రక్రియ పూర్తి చేసుకొని ప్రముఖ పక్సు కను కంపెనీ లో ఉంద్యోగ అవకాశాలు పొందడం జరిగింది.ఈ సందర్భంగాతెలంగాణ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,ఉద్యోగ అవకాశాలు అందించడానికి ముందుకు వచ్చిన ఫాక్స్ కాన్ కంపెనీ వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ,నియోజకవర్గ వ్యాప్తంగా ముఖ్యంగా మహిళల కోసం ప్రత్యేక నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కల్పనే ధ్యేయంగా జాబ్స్ రిక్రూట్మెంట్ డ్రైవ్స్ నిర్వహించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం అని.నియోజవర్గ వ్యాప్తంగా దాదాపుగా 3000 మంది వరకు మహిళలు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ప్రయత్నం చేస్తున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టాస్క్ టీం సభ్యులతో పాటు ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వనం వీడి జనంలోకి వచ్చేలా కుటుంబ సభ్యులు చూడాలి

### లొంగిపోతే ప్రభుత్వం నుండి వచ్చే అన్ని ప్రయోజనాలు అందేలా చూస్తాం : పోలీస్ కమీషనర్ ఎం శ్రీనివాస్

**అగ్నిధారన్యూస్ రామగుండం కమిషనరేట్ గోదావరిఖని:ల** రామగుండం పోలీస్ కమీషనర్ఎం.శ్రీనివాస్, ఐజి,డీసీపీ మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ లతో కలిసివెళ్లి బెల్లంపల్లి మండలం చంద్రవేల్లి గ్రామం జాడి భాగ్య ఏ పుష్ప , జాడి వెంకటి మావోయిస్టు దంపతుల తల్లి మల్లమ్మ ను, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా పుష్ప తల్లి మల్లమ్మ తో పాటు కుటుంబ సభ్యుల ప్రస్తుతస్థితిగతులతో పాటు వారి ఆరోగ్య పరిస్థితిపై సీపీఅడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు దుప్పట్లు, నిత్యావసర సరకులను పోలీసుఅధికారులుఅందజేశారు.ఏదైనా ఆరోగ్య సమస్య ఏర్పడితే వైద్య చికిత్సలు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు.జాడి పుష్ప , జాడి వెంకటి లు మావోయిస్టు దంపతులు 1999 లో అజ్ఞాతంలోకి వెళ్లడంజరిగింది.ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ... వనం వీడి జనంలోకి వచ్చేలా చూడాలని, లొంగిపోతే ప్రభుత్వం నుండి అన్ని ఏర్పాట్లు చేస్తామని మావోయిస్టు పుష్ప తల్లి మల్లమ్మ, అన్న ఆవుల గంగారాం లను కోరడమైనది. ఎన్నో ఏళ్లుగా అజ్ఞాతంలో వుంది మావోయిస్టు పార్టీలో పని చేసి సాధించింది శూన్యమని. ఇకనైనా పుష్ప అజ్ఞాతం వీడి జనంలోకి రావాలని, ప్రస్తుత రోజుల్లో మావోయిస్టులకు ప్రజాదరణ తగ్గిందని ఇవే కాకుండా అజ్ఞాత జీవితం గడుపుతున్న మావోయిస్టులు ఆరోగ్య సమస్యలతో పాటు వ్యక్తిగత సమస్యలనుఎదుర్కొంటున్నారని. ఇటీవల కాలంలో అనేక మందిమావోయిస్టులుపోలీసులఎదురుకాల్పుల్లో హత మయ్యారని. అదేవిధంగా ఆయుధాలు వీడి జనజీవన స్రవంతిలో కలిస్తే వారిపై ఉన్న రివార్డ్ పాటుప్రభుత్వం నుంచి వచ్చే ప్రయోజ నాలు అందేలా కృషిచేస్తామని సీపీ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో మంచిర్యాల డిసిపి భాస్కర్ బెల్లంపల్లి ఏసిపి రవికుమార్, బెల్లంపల్లి రూరల్ సీఐ అఫజలొద్దీన్,తాళ్ళగురిజాల ఎస్ ఐ రమేష్,,

# సైబర్ నేరాల పై అప్రమత్తంగా ఉండాలి

### డి ఎస్పీ గిరి కుమార్, సి ఐ నాగార్జున

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి):** కల్వకుర్తి మండలం మాచర్ల గ్రామ సమీపంలోని సూర్యలత స్పిన్నింగ్ మిల్ లో కార్మికులకు సైబర్ దీవాస్ ప్రోగ్రా% ద్వారా అవగాహన డి.ఎస్.పి గిరికుమార్ , ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో, సి ఐ నాగార్జున,ఎస్ఐ మాధవరెడ్డి , కార్మికులు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అషాదిఫ్ రెడ్డి నీ కలిసిన యువజన కాంగ్రెస్ నాయకులు

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి) :** కల్వకుర్తి మండలం తాండ్ర గ్రామంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కాయతి ఆషాదిప్ రెడ్డిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసిన మార్చా ల గ్రామ యువజన కాంగ్రెస్ నాయకులు. ఈ కార్యక్రమంలో,యువజన కాంగ్రెస్ నాయకులు ప్రేమ్ కుమార్,మోట పురం సందీప్,శివ, ఆకాష్,సాయి, బన్నీ,తది తరులు పాల్గొన్నారు.

# ఈ నెల 8 - 12 వ తేదీ వరకు నల్లగొండ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు





**జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా ఏర్పాట్లు చేయాలి**

**ఆలయ పరిసరాలను ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయించాలి**

**జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్**

**జగిత్యాల :** ఈ నెల 8 నుండి 12 వ తేదీ వరకు వరకు నల్లగొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ అన్నారు. బుధవారం జిల్లా లోని కోడిమ్యాల మండలంలోని నల్లగొండ గ్రామం శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) లో భాగంగా నిర్వహించే కార్యక్రమాలు, ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల(జాతర) జరుగనున్న నేపథ్యంలో ఏర్పాట్లన్నీ పూర్తి చేయాలని, క్రింది స్థాయి ఉద్యోగులతో సమన్వయం చేసుకుంటూ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగా జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండటానికి దేవాలయం తరపున చలువ పందిళ్ళు ఏర్పాటు చేయాలని సూచించారు. సుమారుగా 10 వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. భక్తులకు త్రాగునీటి సౌకర్యం కల్పించాలని, 24 గంటలు నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చూడాలని విద్యుత్ అధికారులను ఆయన ఆదేశించారు. గుట్ట పైన తాత్కాలిక మరుగుదొడ్లు ఏర్పాటు చేయించాలని, ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుటకు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎం.పి.డి.ఓ. ను ఆదేశించారు. మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేసి మెడికల్ సిబ్బందిని అందుబాటులో ఉండే విధంగా చూడాలని సూచించారు. అలాగే భక్తులకు ఇబ్బంది కలుగకుండా ఉండేందుకు ఆర్. టి. సి. బస్సులను కచ్చితంగా ట్రిప్స్ వేయాలని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉన్నందున ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలని ఆదేశించారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా, ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా నల్లగొండ శ్రీ లక్ష్మి నరసింహ స్వామి ఉత్సవాల (జాతర) ఉత్సవాలను విజయవంతంగా పూర్తి చేయుటకు షిఫ్ట్ ల వారీగా అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. పార్కింగ్ స్థలంలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా తగిన బందోబస్తు ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కొండ చివరి ప్రాంతం అయినందున భక్తులు ప్రమాదకరమైన ప్రదేశాలలో ఫోటోలు తీసుకునే సమయంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ప్రమాద సూచికల బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించాలని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు అర్చన చేసి కలెక్టర్ ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మధుసూదన్, ఇంచార్జీ డి.పి.వో.మదన్ మోహన్, నల్లగొండ గుట్ట ఆలయ ఈ.ఓ.వెంకన్న, ఎమ్మార్వో, ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# బిసిలను మోసం చేయడానికే రేవంత్ రెడ్డి కుట్ర

**నర్సంపేట :** బిసిల రిజర్వేషన్ అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర పన్నుతున్నారని,నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించాడు.బుధవారం ఖానాపురం మండలం బుధరావుపేట గ్రామంలో పాత్రికేయ సమావేశం ఏర్పాటు చేశాడు.ఈ సందర్భంగా పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,కాంగ్రెస్ పార్టీ ధికారంలోకి రాగానే బలహీన వర్గాలకు రిజర్వేషన్లు పెంచి బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల చట్టబద్ధత కల్పిస్తానని, కామారెడ్డి వేదికగా బీసీ డిక్లరేషన్ సభ పెట్టి బీసీల ఓట్లు దండుకున్న ముఖ్యమంత్రి నయామోసానికి తెరలేపుతున్నాడని విమర్శించాడు.అసెంబ్లీ సాక్షిగా చట్టబద్ధం చేయలేమని చేతులెత్తేసి ముఖ్యమంత్రి బీసీలకు 42 శాతం ఇస్తామని,ఇతర పార్టీలు కూడా ఇవ్వాలని మరో మోసానికి కాంగ్రెస్ పార్టీ పూనుకుంటున్నదని అన్నాడు.100 సంవత్సరాల చరిత్ర ఉందని చెప్పుకునే కాంగ్రెస్ పార్టీ ఇప్పటి వరకూ స్థానిక సంస్థల్లో బిసిలకు 42 శాతం ప్రజలకు అవకాశం ఇవ్వలేదని తెలిపాడు. ఎన్నికల్లో సీట్ల కోసమే బిసి రిజర్వేషన్ కాకుండా రిజర్వేషన్ చట్టబద్ధత కలిపిస్తే అన్ని విధాలా బాగుంటుందన్నాడు.ఇప్పటివరకు ప్రభుత్వం ప్రకటించిన పథకాలు, అమలు చేయకుండా, ప్రజల్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా మోసం చేసిందో బిసి రిజర్వేషన్ కూడా మోసంగా మిగిలిపోతుందన్నాడు. అసెంబ్లీ వేదికగానే కాంగ్రెస్ పార్టీ తప్పుడు లెక్కలతో వాళ్ల బండారం బహిర్గతమైందని అన్నాడు.కెసిఆర్ సారథ్యంలో కొత్తగా ఏర్పడ్డ



తెలంగాణ రాష్ట్రంలో చేసిన సమగ్ర కుటుంబ సర్వేలో ఉన్న నిబద్ధత కాంగ్రెస్ పార్టీ చేసిన కులగణ సర్వేలో లేదనేది స్పష్టంగా అర్థమవుతుందన్నాడు.ఇది స్వయంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్న విషయమని తెలిపాడు.అందరికీ రేషన్ కార్డులని.జాబితా అంతా తప్పులతడుకలతో కూడుకున్నాదని అన్నాడు.నా ప్రమేయం లేకుండా నా పేరు కూడా అందులో ఎక్కించి నీచ రాజకీయాలకు పాల్పడ్డ దౌర్భాగ స్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందన్నాడు.కుల గణన సర్వేలో 55వ నెంబర్ కాలంలో మీకు రేషన్ కార్డు ఉందా లేదా అని ప్రశ్న ఉంటే దానికి నేను లేదని టిక్ చేస్తే జాబితాలో నా పేరు వచ్చిందన్నాడు.దీన్ని బట్టి చూస్తే ప్రభుత్వ సర్వే ఎంత తప్పులతడుకాగా, లోప భూయిష్టంగా జరిగిందనన్న విషయం ప్రజలకు అర్థం అయిందాన్నాడు.రేషన్ కార్డుల పంపకం అనేది అబద్ధం, బూటకమని ప్రజలను మోసం చేసే ప్రక్రియ అన్నాడు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీ, జడ్పిటిసి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, క్లస్టర్ బాధ్యులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, సొసైటీ డైరెక్టర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# ఇలాంటి పండ్లు ఆరోగ్యానికి అమృతమే!

శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు, గౌట్, కీళ్ల నొప్పులు వంటి అనేక తీవ్రమైన బాధాకరమైన సమస్యలు వస్తాయి. యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడం చాలా ముఖ్యం. యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తప్పనిసరిగా తినమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో యూరిక్ యాసిడ్ స్థాయిలు పెరగడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం పెరుగుతుంది. ఇది ఎంతటి సమస్య అంటే, ఇది మన శరీరంలో ఒకసారి పెరిగితే, దానిని నియంత్రించడం చాలా కష్టమవుతుంది. మన శరీరంలో యూరిక్ యాసిడ్ అనేది మన ఆహారంలో ప్యూరిన్ల విచ్ఛిన్నం నుండి ఏర్పడిన పదార్థం. శరీరంలో యూరిక్ యాసిడ్ పెరగడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు, గౌట్, కీళ్ల నొప్పులు వంటి అనేక తీవ్రమైన బాధాకరమైన సమస్యలు వస్తాయి. యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడం చాలా ముఖ్యం. యూరిక్ యాసిడ్ స్థాయిలను తగ్గించడానికి ముఖ్యంగా కొన్ని రకాల పండ్లను తప్పనిసరిగా తినమని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. చెర్రీస్: చెర్రీస్ అధిక స్థాయిలో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడంలో చాలా సహాయపడతాయి. వాటిలో ఆంథోసైనిన్స్ అనే యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. ఈ ఆంథోసైనిన్లు మన శరీరంలో మంటను తగ్గించడంలో అలాగే యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడంలో ప్రభావవంతంగా ఉంటాయి. సిట్రస్ పండ్లు: సిట్రస్ పండ్లలో నారింజ, నిమ్మకాయలు, కిన్నోయ్ మొదలైనవి ఉన్నాయి. ఈ పండ్లలో విటమిన్ సి అధిక మొత్తంలో ఉంటుంది. విటమిన్ సి మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, యూరిక్ యాసిడ్‌ను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది. యాపిల్: యాపిల్ తినడం వల్ల యూరిక్ యాసిడ్‌ను నియంత్రించవచ్చు. యాపిల్స్‌లో మాలిక్ ఆమ్లం ఉంటుంది. ఇది మన రక్తంలో యూరిక్ ఆమ్లం స్థాయిలను నియంత్రిస్తుంది. దీనితో పాటు, యాపిల్స్‌లో అధిక మొత్తంలో ఫైబర్ కూడా ఉంటుంది. ఇది మన జీర్ణక్రియకు కూడా ప్రయోజనకరంగా ఉంటుంది.

# రోజుకు ఒకటి తిన్నా బిపి, షుగర్ మీ కంట్రోల్‌లోనే



కరోనా తర్వాత ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి వివిధ చర్యలు తీసుకుంటున్నారు. ముఖ్యంగా వివిధ రకాల డ్రై ఫ్రూట్స్‌ను ఎక్కువగా తింటున్నారు. వాటి పోషక ప్రాముఖ్యతను తెలుసుకుంటున్నారు. డ్రై ఫ్రూట్స్ తినడం వల్ల శరీరానికి అవసరమైన పోషకాలు లభించడమే కాకుండా, శరీరంలోని వివిధ భాగాల ఆరోగ్యానికి కూడా మేలు జరుగుతుంది. అందుకే చాలా మంది డ్రై ఫ్రూట్స్ తినడానికి మొగ్గు చూపుతారు. డ్రైఫ్రూట్స్‌లో ఒకటైన వాల్‌నట్‌లను కూడా విస్తృతంగా ఉపయోగిస్తారు. వాల్‌నట్స్ గుండె ఆరోగ్యానికి అత్యంత పోషకమైన, ప్రయోజనకరమైన ఆహారాలలో ఒకటి. క్రమం తప్పకుండా వాల్‌నట్స్ తినడం వల్ల మీ గుండె ఆరోగ్యంపై గణనీయమైన సానుకూల ప్రభావం ఉంటుంది. దీనివల్ల గుండె సంబంధిత వ్యాధులు తగ్గుతాయని వైద్యులు చెబుతున్నారు. వాల్‌నట్‌లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి, రక్తపోటును నియంత్రిస్తాయి, వాపును తగ్గిస్తాయి, ఎండోథెలియల్ పనితీరును మెరుగుపరుస్తాయి. రక్తం గడ్డకట్టడాన్ని నివారిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గిస్తాయి. లిపిడ్ జీవక్రియను మెరుగుపరుస్తాయి. మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. మీ ఆహారంలో వాల్‌నట్‌లను యాడ్ చేసుకోవడం వల్ల మీ గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి, హృదయ సంబంధ వ్యాధుల ప్రమాదాన్ని తగ్గించడానికి సులభమైన మార్గం. అధిక కొలెస్ట్రాల్ స్థాయిలు గుండె జబ్బులకు ప్రధాన ప్రమాద కారకాల్లో ఒకటి. వాల్‌నట్స్ తినడం వల్ల %చాణూ% (చెడు) కొలెస్ట్రాల్ స్థాయిలు గణనీయంగా తగ్గుతాయి. ఇది %ఎణూ% (మంచి) కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. ఈ రెండూ సరైన గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. అధిక రక్తపోటు గుండె జబ్బులకు మరొక సాధారణ ప్రమాద కారకం. వాల్‌నట్స్‌లో మెగ్నీషియం పుష్కలంగా ఉంటుంది. ఇది రక్తపోటును నియంత్రించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. వాల్‌నట్‌లను క్రమం తప్పకుండా తినడం వల్ల మీ రక్తపోటు స్థాయిలను అదుపులో ఉంచుతుంది. గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. శరీరంలో దీర్ఘకాలిక మంట గుండె జబ్బులతో సహా వివిధ ఆరోగ్య సమస్యలతో ముడిపడి ఉంటుంది. వాల్‌నట్స్‌లో పాలీఫెనాల్స్, ఒమేగా-3 కొవ్వు ఆమ్లాలు వంటి సమ్మేళనాలు ఉంటాయి. ఇవి శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. క్రమం తప్పకుండా వాల్‌నట్స్ తినడం వల్ల శరీరంలో మంట తగ్గుతుంది. ఇది గుండె జబ్బుల ప్రమాదాన్ని కూడా తగ్గిస్తుంది.

# రోజూ పరగడుపున దాల్చిన చెక్క నీళ్లు తాగితే!




ప్రతి వంటింట్లో అందరికీ అందుబాటులో ఉండే దాల్చిన చెక్కతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని మీకు తెలుసా..? ఇది ఆహారం రుచిని పెంచడమే కాదు.. ఆరోగ్యపరంగా అద్భుతమైన ప్రయోజనాలు కలిగిస్తుంది. అయితే దాల్చిన చెక్క పొడి రూపంలోనే కాదు.. నీళ్లలో మరిగించి తాగడం వల్ల కూడా అంతే అద్భుతమైన ఆరోగ్యప్రయోజనాలు పొందవచ్చు అంటున్నారు నిపుణులు. అందుకే ఆయుర్వేద ఔషదాల్లో తప్పనిసరిగా వాడుతుంటారు. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి ఆహారంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. దీనికోసం పోషకమైన వాటిని ఆహారంలో చేర్చుకోవాలి. ఇందులో దాల్చిన చెక్క కూడా ఒకటి. దాల్చిన చెక్కలో తగినంత మొత్తంలో కాల్షియం, ఫైబర్, యాంటీవైరల్, యాంటీఆక్సిడెంట్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల శరీరానికి అనేక ప్రయోజనాలు ఉన్నాయి. దాల్చిన చెక్కలో ఫైబర్ ఉంటుంది. ఉదయం దాని నీరు తాగడం వల్ల జీర్ణవ్యవస్థ బలపడుతుంది. దీనితో పాటు, కడుపులో గ్యాస్, ఆమ్లత్వం, మలబద్ధకం వంటి సమస్యలు తొలగిపోతాయి. ఇది మీ శరీరం రోజంతా ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి సహాయపడుతుంది. వేగవంతమైన జీవక్రియ ద్వారా బరువు తగ్గాలనుకునేవారికి దాల్చిన చెక్క ప్రయోజనకరంగా ఉంటుంది. దాల్చిన చెక్క నీటిలో యాంటీఆక్సిడెంట్, యాంటీవైరల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉన్నాయి, ఇవి రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో సహాయపడతాయి. అంటు వ్యాధులు, వ్యాధుల నుండి మీ శరీరాన్ని కాపాడుతుంది. దాల్చిన చెక్క నీటిని క్రమం తప్పకుండా తాగడం వల్ల జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు రాకుండా నియంత్రించవచ్చు. దీన్ని తాగడం వల్ల శరీరంలో ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉండదు. దాల్చిన చెక్క నీరు మధుమేహ రోగులకు దివ్యౌషధం. దీన్ని తాగడం వల్ల రక్తంలో చక్కెర నియంత్రణలోకి వస్తుంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచడంలో కూడా సహాయపడుతుంది. ఉదయం దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల శరీరానికి రోజంతా శక్తి లభిస్తుంది. దీన్ని తాగడం వల్ల అలసట, బలహీనత తగ్గుతాయి. ఇది కాకుండా, ఇది కీళ్ల నొప్పుల నుండి కూడా ఉపశమనం ఇస్తుంది. దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల జీవక్రియ వేగవంతం అవుతుంది. ఇది కేలరీలు బర్న్ అవ్వడానికి, బరువు తగ్గడానికి దారితీస్తుంది. అంతేకాదు, దాల్చిన చెక్క మెదడు పనితీరును మెరుగుపరుస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఇది అభిజ్ఞా పనితీరు, జ్ఞాపకశక్తి, శ్రద్ధను మెరుగుపరుస్తుంది. అల్జీమర్స్ వ్యాధి వంటి వ్యాధుల ప్రమాదాన్ని దరి చేరకుండా చేస్తుంది.

## మీకు మైగ్రేన్ ఉందా..?

## అయితే ఈ ఆహారాలకు దూరంగా ఉండండి..!

మైగ్రేన్ అనేది తీవ్రమైన తలనొప్పిని కలిగించే న్యూరోలాజికల్ సమస్య. ఇది కొన్ని రోజులపాటు కొనసాగొచ్చు. మైగ్రేన్ సమస్య ఉన్నవారు ఆహార విషయంలో జాగ్రత్తగా ఉండాలి. మైగ్రేన్ ట్రిగ్గర్స్ వ్యక్తి వ్యక్తికి మారుతూ ఉంటాయి. కాబట్టి ఏ ఆహారాలు మైగ్రేన్‌ను ప్రేరేపిస్తున్నాయో గుర్తించి జాగ్రత్త తీసుకోవాలి. మైగ్రేన్ ఒక రకమైన న్యూరోలాజికల్ సమస్య. ఇది తీవ్రమైన తలనొప్పిని కలిగిస్తుంది. దీనితో బాధపడేవారు తరచుగా తీవ్రమైన తలనొప్పితో పాటు అనేక ఇతర ఇబ్బందులను ఎదుర్కొంటారు. మైగ్రేన్ కొన్నిసార్లు రోజుల తరబడి వేధిస్తుంది. మైగ్రేన్ ట్రిగ్గర్స్ వ్యక్తికి వ్యక్తికి భిన్నంగా ఉంటాయి. మైగ్రేన్ ఉన్నవారు ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. కొన్ని ఆహారాలు మైగ్రేన్ నొప్పిని మరింత తీవ్రతరం చేస్తాయి. మైగ్రేన్‌తో బాధపడేవారు ఈ ఆహారాలకు దూరంగా ఉండటం మంచిది. ఆ ఆహారాలు ఏమిటో ఇప్పుడు తెలుసుకుందాం. చాక్లెట్‌లో టైరమైన్ అనే పదార్థం ఉంటుంది. ఇది మెదడులోని రసాయన సమతుల్యతను దెబ్బతీస్తుంది. దీనివల్ల మైగ్రేన్ నొప్పి వస్తుంది. చాక్లెట్ తినాలనిపిస్తే వీలైనంత తక్కువగా తినడానికి ప్రయత్నించాలి. జున్నులో కూడా టైరమైన్ ఎక్కువగా ఉంటుంది. ఇది మైగ్రేన్‌ను ప్రేరేపించడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. మైగ్రేన్‌తో బాధపడేవారు జున్ను తినకూడదు. ప్రాసెస్ చేసిన మాంసాలలో నైట్రేట్స్ వంటి రసాయనాలు ఉంటాయి. వీటిని తీసుకోవడం వల్ల మైగ్రేన్ నొప్పి తీవ్రత పెరుగుతుంది. ఆరెంజ్, నిమ్మకాయలు వంటి పుల్లని పండ్లు మైగ్రేన్ నొప్పిని తీవ్రతరం చేస్తాయి. మైగ్రేన్‌తో బాధపడేవారు పుల్లని పండ్లను తినడం మానేయాలి. ఈ ఆహారాలకు దూరంగా ఉండటం వలన మైగ్రేన్ నొప్పిని కొంతవరకు నియంత్రించవచ్చు. మైగ్రేన్ సమస్య తీవ్రంగా ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది. మైగ్రేన్ ట్రిగ్గర్స్ వ్యక్తికి వ్యక్తికి మారుతూ ఉంటాయి. కాబట్టి మీకు ఏ ఆహారాలు సమస్యను కలిగిస్తున్నాయో గుర్తించి వాటిని నివారించడం మంచిది.



# పాలలో చక్కెర, తేనె తాగితే మంచిది?



సాధారణ అందరు పాలలో చక్కెర కలిపి తాగుతుంటారు. కొందరు పాలలో తేనె కలుపుకొని తాగుతుంటారు. మరి పాలలో చక్కెర లేదా తేనె.. ఇందులో ఏది కలుపుకొని తాగితే మంచిది? ప్రపంచంలో పాల ఉత్పత్తిలో భారతదేశం మొదటి స్థానంలో ఉంది. ప్రపంచంలో పాల ఉత్పత్తిలో భారతదేశం మొదటి స్థానంలో ఉంది. ప్రపంచంలోని మొత్తం పాల ఉత్పత్తిలో భారతదేశం 24.64 శాతం వాటాను కలిగి ఉంది. ఇది మాత్రమే కాదు, భారతదేశం దాని వినియోగంలో కూడా అనేక దేశాల కంటే ముందుంది. పాలను టీ, కాఫీ రూపంలో కూడా ఉపయోగిస్తారు. పాలు తాగడం వల్ల ఆరోగ్యానికి కూడా చాలా మేలు జరుగుతుంది. కానీ సాధారణ పాలు తాగడం వింతగా అనిపిస్తుంది. అందుకే ప్రజలు పాలలో చక్కర వేసుకుని పాలు తాగుతుంటారు. సాధారణంగా ప్రజలు దీనికి చక్కెర కలుపుతారు. లేదా పాలు బెల్లం కలిపి కూడా తాగుతారు.కానీ చాలా మంది పాలలో చక్కెర, బెల్లం మాత్రమే కాకుండా తేనె కూడా కలుపుకుని తీసుకుంటారు. తేనె తీసుకోవడం కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. అటువంటి పరిస్థితిలో చాలా మందికి కొన్ని అనుమానాలు ఉంటాయి. పాలలో చక్కెర లేదా తేనె కలిపి తాగడం సరైనదేనా? మీరు ఆరోగ్య కోణం నుండి చూస్తే, చక్కెరకు బదులుగా తేనె కలిపిన పాలు తాగడం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇది మీ ఆరోగ్యంపై ఎటువంటి చెడు ప్రభావాన్ని చూపదు. ఎందుకంటే ఇది సహజ తీపి పదార్థం. అందువల్ల దీనికి ఎటువంటి దుష్ప్రభావాలు ఉండవు. చక్కెరలో చాలా కేలరీలు ఉంటాయి. ఇందులో ఎటువంటి పోషకాలు కూడా లేవు. దీనితో పాటు, చక్కెర మీ జీర్ణవ్యవస్థను కూడా ప్రభావితం చేస్తుంది. అలాగే ఊబకాయం, మధుమేహం వంటి వ్యాధులను ఆహ్వానిస్తుంది. ఇక తేనె మీ జీర్ణవ్యవస్థను బలపరుస్తుంది. జీర్ణక్రియకు సహాయపడుతుంది. పాలలో తేనె కలిపి తీసుకోవడం వల్ల బరువు తగ్గుతారు. తేనెలో యాంటీఆక్సిడెంట్ గుణాలు ఉన్నాయి. అంటే శరీర బరువును నియంత్రిస్తుంది. దీనితో పాటు ఇది మీ రోగనిరోధక శక్తిని కూడా పెంచుతుంది. చక్కెర వాడటం వల్ల మీకు ఈ ప్రయోజనాలన్నీ లభించవు. మీరు పాలతో తేనె కలుపుకుని తింటున్నారా? వేడి పాలలో తేనె కలుపుకొని తాగడం వల్ల తేనెలోని పోషకాలు నశిస్తాయి. ఎల్లప్పుడూ గోరువెచ్చని పాలలో తేనె కలిపి పాలు తీసుకోండి. కానీ మీకు డయాబెటిస్ వంటి ఏదైనా సమస్య ఉంటే తేనె, చక్కెర రెండింటికీ దూరంగా ఉండండి.



# 'పుష్ప రాజ్'కు దాసోహం అంటున్న హాలీవుడ్

'పుష్ప అంటే నేషనల్ అనుకుంటివా.. ఇంటర్నేషనల్' అనే డైలాగ్‌ని సుకుమార్ ఏ ఉద్దేశంతో రాశాడో కాని అది అక్షరాల నిజమైంది. ఇప్పటి వరకు కేవలం నేషనల్ వైడ్‌గానే 'పుష్ప రాజ్' ర్యాంపేజ్ చూసిన సినీ లోకం, తాజాగా ఇంటర్నేషనల్ వైడ్‌గా పుష్ప విశ్వరూపాన్ని విట్‌నెస్ చేస్తోంది. 3 గంటల 40 నిమిషాల నిడివితో నెట్‌ఫ్లిక్స్‌లో రిలీజైన ఈ సినిమాకి విదేశీయులు పట్టం కడుతున్నారు. సోషల్ మీడియాలో రివ్యూలు షేర్ చేస్తూ రచ్చ చేస్తున్నారు. ప్రస్తుతం నెట్ ఫ్లిక్స్ లో 'పుష్ప 2' సినిమా ఇండియాతో పాటు మరో ఏడు దేశాల్లో నంబర్ వన్ స్థానంలో ట్రెండ్ అవుతోంది. వరల్డ్ వైడ్ గా 5.8 మిలియన్ల వ్యూస్‌తో అత్యధిక వ్యూస్ సంపాదించుకున్న రెండవ ఆంగ్లేతర సినిమాగా సరికొత్త చరిత్ర సృష్టించింది. కాగా ట్రేడ్ పండితుల లెక్క ప్రకారం ఈ సినిమా వ్యూస్ మరింతా పెరిగే అవకాశమున్నట్లు తెలుపుతున్నారు. ఈ సినిమాలోని యాక్షన్ సన్నివేశాలను చూసి షాక్ అవుతున్న ఫారిన్ ఆడియెన్స్ ఈ సినిమా క్లిప్స్‌ని సోషల్ మీడియాలో షేర్ చేస్తూ.. ఎగ్జైట్‌మెంట్ ప్రదర్శిస్తున్నారు. అలాగే కొన్ని మాస్ రివ్యూస్‌ని కూడా పోస్ట్ చేశారు. కొన్ని ఆధునిక హాలీవుడ్ సినిమాల కంటే మెరుగ్గా ఉంది. మార్వెల్‌కు బడ్జెట్ ఉంది కానీ.. ఈ రేంజ్ సృజనాత్మకత లేదు. ఒక సూపర్ హీరో సినిమాను 20 సార్లు రీమేక్ చేయడానికి బదులుగా హాలీవుడ్ ఈ సినిమా నుండి నోట్స్ తీసుకోవాలి. ఇదొక మ్యాడ్‌నెస్, మంచి మార్గంలో ఈ సినిమా రెసిపీని మార్వెల్‌కు చూపించండి. సినిమాలంటే ఇలా ఉండాలి. రియాలిస్టిక్ సినిమాలు చూసి బోర్ కొడుతోంది. ఇది అన్‌బిలివ్‌బుల్

## రాజమౌళి ఏం ప్లాన్ చేస్తున్నావ్ సామి.. ఆందోళనలో మహేష్ ఫ్యాన్స్



దర్శకధీరుడు రాజమౌళి.. మహేష్ బాబుతో తెరకెక్కిస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ SSMB 29'. ఇప్పటికే ఈ సినిమాపై అనేక వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటివరకు ఈ చిత్రంలో హీరోయిన్ గా హాలీవుడ్ బ్యూటీ ప్రియాంక చోప్రా నటించున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. అలాగే మలయాళ నటుడు పృథ్వీ రాజ్ సుకుమారన్ ఇందులో నటిస్తున్నాడా లేదా అనేది ఇంకో చర్చ మారింది. ప్రియాంక చోప్రాతో పాటు మరో హాలీవుడ్ బ్యూటీని కూడా సినిమా కోసం పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఇది ఇలా ఉండగానే తెరపైకి మరో అంశం వచ్చింది.సినిమా థియేటర్లు రాజమౌళి, మహేష్ ల ప్రాజెక్ట్ 2027 లేదా 2028లో థియేటర్ లలో వచ్చే అవకాశముంది. అడవుల్లో సాగే సాహస ప్రపంచ యాత్ర నేపథ్యంలో ఈ కథను తెరకెక్కిస్తున్నారు. అయితే ఈ కథను పూర్తిగా ఒకే పార్టులో రాజమౌళి చూపించగలడా అనే కొత్త చర్చ ప్రారంభమైంది. ఈ నేపథ్యంలోనే ఈ కథను మూడు భాగాలుగా రాజమౌళి తీర్చిదిద్దనున్నాడని పలు కథనాలు చెబుతున్నాయి. ఈ క్రమంలోనే మొదటి భాగం పూర్తి కాగానే రెండవ భాగం షూట్ చేస్తారా అనేది కొత్త ప్రశ్నగా మారింది. వెంటనే మహేష్ డేట్లు ఇస్తాడా? వెకేషన్ పరిస్థితి ఏంటి? ప్రభాస్ తన 5 ఏళ్ల పీక్ కెరీర్ ని రాజమౌళి కి సమర్పించుకున్నట్లు మహేష్ సమర్పించుకుంటాడా? అనే ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి. అయితే ఈ వార్తల్లో ఎంతో నిజం ఉందొ తెలీదు కాని రాజమౌళి విజన్ ని సంశయించలేము. దీంతో మహేష్ అభిమానులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు.

ఇదిలా ఉండగా రాజమౌళి SSMB 29' కోసం నటీనటులు, సాంకేతిక నిపుణులతో చిత్రబృందం నాన్-డిస్‌క్లోజ్ అగ్రిమెంట్ చేయించినట్లు తెలుస్తోంది. ఈ సినిమా విషయంలో ఎలాంటి లీకులు కాకుండా చిత్ర బృందం భారీగా ప్లాన్ చేసింది. ఈ సినిమాని దుర్గ బ్యానర్ పై నారాయణ నిర్మిస్తున్నారు

## ఈ కుర్రాడు టాకాఫ్ ది ఇండస్ట్రీ



ఇండస్ట్రీలో ఎవరి టైమ్ ఎప్పుడు ఎలా టర్న్ అవుతుందో చెప్పడం కష్టం. ఎందుకంటే ఒక్కోసారి ఒక్క రోజులోనే జాతకాలు మారిపోతుంటాయి. అలా ఈ మధ్య సోషల్ మీడియాతో పాటు ఇండస్ట్రీలోనూ ఎక్కువగా వినిపిస్తున్న పేరు రాగ్ మయూర్ ఇంతకీ ఎవరీయన అనుకుంటున్నారు కదా..? కొందరు పేర్ల కంటే కూడా క్యారెక్టర్స్‌తోనే ఎక్కువగా గుర్తుంటారు. రెండేళ్ళ కింద తరుణ్ భాస్కర్ తెరకెక్కించిన కీడా కోలా సినిమాలో హీరో పక్కనే ఉండే ఓ పాత్ర ఉంటుంది కదా.. అతడే రాగ్ మయూర్. తెలంగాణ యాసలో అదిరిపోయే నటనతో అందరినీ ఆకట్టుకున్నాడు. దానికంటే ముందే కోవిడ్ టైమ్‌లో సినిమా బండిలో తన పర్ఫార్మెన్స్‌తో మంచి మార్కులు వేయించుకున్నాడు రాగ్. ఇప్పుడు సివరపల్లి వెబ్ సిరీస్‌తో బాగా రిజిష్టర్ అయ్యాడు. ఇంకా చెప్పాలంటే ఒకేరోజు హీరోగా, విలన్‌గా మారి.. మెప్పించాడు రాగ్ మయూర్. అదెలా అంటే.. సుకుమార్ కూతురు సుకృతా బండ్రెడ్డి నటించిన గాంధీ తాత చెట్టు సినిమాలో ప్రతినాయక ఛాయలున్న పాత్ర చేసి విమర్శకుల ప్రశంసలు అందుకున్నాడీయన. ఇటు సివరపల్లి, అటు గాంధీతాత చెట్టు ఒకేరోజు విడుదల కావడం గమనార్హం. ఈ రెండింటిలోనూ రాగ్ మయూర్ విభిన్న పాత్రలలో కనిపించాడు. దాంతో ఈ కుర్రాడి గురించి ఇండస్ట్రీలో చర్చ జరుగుతుందిప్పుడు. ముఖ్యంగా సివరపల్లి వెబ్ సిరీస్ గురించి ప్రస్థావిచించినపుడు అందులో రాగ్ మయూర్ నటన గురించి ప్రత్యేకంగా ప్రస్తావించాల్సిందే. అంత న్యాచురల్‌గా ఆ పాత్రలో నటించాడు రాగ్. పంచాయత్ రీమేక్ అయినా కూడా.. తెలుగులో తెలంగాణ యాసతో అద్భుతంగా నటించాడీయన. ఆ మధ్య వీరాంజనేయులు విహారయాత్ర అనే ఒరిజినల్ సినిమా కూడా ఒకటి చేసాడు రాగ్. మొత్తానికి రొటీన్ కాకుండా.. కాస్త విభిన్నమైన పాత్రలు చేస్తూ మంచి నటుడిగా స్థిరపడాలని భావిస్తున్నాడు రాగ్ మయూర్. ఇప్పటికే గీత ఆర్ట్స్ 2లో ఓ సినిమాతో పాటు.. అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తున్న పరదా, పీపుల్ మీడియా ఫ్యాక్టరీ నుంచి వస్తున్న గరివిడి లక్ష్మిలో కీలక పాత్రలు చేస్తున్నాడు రాగ్ మయూర్.

## ట్రెండీ డ్రెస్‌లో అదిరిపోయిన మెహ్రీన్

మెహ్రీన్ ఫిర్జాదా గురించి ప్రత్యేకంగా పరిచయం చేయాల్సిన పని లేదు. ఈ అమ్మడు కృష్ణ గాడి వీర ప్రేమ గాథ సినిమా ద్వారా టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది ఈ ముద్దుగుమ్మ. ఇక ఫిల్లౌరీ అనే హిందీ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగు పెట్టింది. ఈ చిన్నది. ఇండస్ట్రీలోకి అడుగు పెట్టిన మొదట్లో వరస సినిమాలో ఫుల్ బిజీ అయిపోయిన ఈ ముద్దుగుమ్మ కు ప్రస్తుతం ఆఫర్స్ రావడం లేదని తెలుస్తోంది. ఈ అమ్మడు మొదట్లో మహానుభావుడు, రాజాది గ్రేట్, జవాన్, పంతం, కవచం, ఎఫ్2,ఎంత మంచివాడవురా, లోకల్ బాయ్, అశ్వద్ధామ, మంచిరోజులు వచ్చాయి, ఎఫ్ 3 వంటి సి నిమాల్లో నటించి మెప్పించింది. కానీ ఈ బ్యూటీకి అంతగా ఫేమ్ రాలేదనే చెప్పవచ్చు. అయితే సినిమాల పరంగా మెహ్రీన్ అభిమానులకు దూరంగా ఉన్నా, వరస ఫొటో షూట్స్‌తో మాత్రం వారిని ఎప్పటికీ పలకరిస్తూనే ఉంటుంది. తాజాగా ఈ బ్యూటీ ఢిల్లీ వీధుల్లో తిరుగూ ఫుడ్ ఎంజాయ్ చేస్తున్న ఫొటోస్ నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. రెడ్ సూట్‌లో ఈ అమ్మడు చూడముచ్చటగా ఉంది. ప్రస్తుతం మెహ్రీన్‌కు సంబంధించిన ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. మరి మీరు ఈ ఫొటోస్‌పై ఓ లుక్ వేయండి.



Printed Published Edited and Owned by Chegonda Ravikumar Yadav.Printed at Sri Laxmi Printing Press H.NO.4_6_157 Peddapalli Pin co.505172 State Telangana
TITLE CODE:TELTEL02040 EDITOR: Chegonda Ravikumar Yadav Contact Number.8008817828. Email.agnidharanews@gmail.com http://www.agnidharanews.com